అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
గురువారం 16 ఫిబ్రవరి 2023

చింతబావి సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన సర్పంచ్ నోముల మల్లేష్‌ను బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. మండలంలోని చింత బావి సర్పంచ్ మల్లేష్ ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్లకు అండగా ఉంటుందనిన్నారు. ఆయన వెంట ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మునిసిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్‌గౌడ్, రేపాని ఇద్దయ్య, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు ఉన్నారు.

డిగ్రీ కాలేజ్ అభివృద్ధి కమిటీ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో కాలేజ్ ప్లానింగ్ అభివృద్ధి, డెవలప్‌మెంట్ కమిటీ చైర్మెన్ డాక్టర్ బి.లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే,జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మాట్లాడారు.కళాశాల అభివృద్ధి గురించి పలుఅంశాల గురించి చర్చించారు. అభివృద్ధి కోసం కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రెటరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.జైపాల్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ప్రయివేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, ప్రముఖ పాత్రికేయులు ఎంబా నర్సింహులు, మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్‌గౌడ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

- గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-ఆలేరురూరల్

రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు అత్యంత ధయనీయస్థితిలో ఉన్నారని, పోరాటాలతో వారి సమస్యలు పరిష్కారమవుతాయని గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పాలడుగు భాస్కర్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుండి పాదయాత్రగా బయల్దేరారు.ముందుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 12 నుండి 28 వరకు 300 కిలోమీటర్లు పాదయాత్ర పాలకుర్తి నుండి మొదలుకొని హైదరాబాద్ వరకు చేస్తున్నామని తెలిపారు.పాలకుర్తిలో వీరనారి ఐలమ్మను దృష్టిలో ఉంచుకొని భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన దేశముకిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పేద దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నారన్నారు.అలాంటి వారి శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటూ మోసం చేస్తుందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, ఆలోపు మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్టుగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా వేతనాలు పెంచి జీవో 60 ప్రకారం చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్‌గా స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సాగుతున్న పాదయాత్రలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతిరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి తునికి మహేష్,రాష్ట్ర కార్యదర్శి వినోద్‌కుమార్‌లతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని పేర్కొన్నారు.జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుధ్య కార్మికులకు రూ.15,600, బిల్ కలెక్టర్లకు రూ.19,500 కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750 వేతనాలు చెల్లించాలన్నారు.యాక్టు టు బై 94 ను రద్దుచేసి పంచాయతీ సిబ్బందిని అందర్ని పర్మినెంట్ చేయాలన్నారు.కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలన్నారు పంచాయతీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇండ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5.50 లక్షల ఆర్థికసాయం చేయాలన్నారు.దళితబంధు పథకాన్ని వీరికి అమలు చేసే విధంగా చూడాలన్నారు.పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిలో అత్యధికులు దళితులు గిరిజనులు బలహీన వర్గాలకు చెందిన పేదలు పాలకులు మారిన వీరి బతుకులు మాత్రం మారడం లేదన్నారు.76 ఏండ్ల స్వాతంత్ర్యంలో నిర్లక్ష్యం నిరాధారణకు గురైన వారు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులందర్ని పర్మినెంట్ చేయడంతో ఆపటు కనీస వేతనం ఇవ్వాలని కోరారు.సుదీర్ఘకాలం పోరాటం చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదిక లేకుండా అశాస్త్రీయంగా జీవో నెంబర్ 51 విడుదల చేసి 500 జనాభాకు ఒక కార్మికుడు చొప్పున లెక్కించి వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటున్నారన్నారు.ఫలితంగా రూ.3500 నుండి రూ.4500 మాత్రమే వేతనాలు పొందుతున్నారన్నారు.ఇలాంటి వారికి న్యాయం చేయాలని పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉదయం లేచిన నుండి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామానికి ఎంతో సేవ చేయడం పట్ల ఎంతో గమనార్హమన్నారు.వారికి జీతాలు తక్కువగా ఉండడం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి న్యాయం చేసే విధంగా చూడాలన్నారు.లేకుంటే పాదయాత్ర హైదరాబాద్ వరకు కొనసాగుతుందన్నారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కరోనా సమయంలో ఊరూరా తిరుగుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు ఎంతో సేవ చేసిందన్నారు కరోనా సమయంలో ప్రాణాలు లెక్కచేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ముందుకు సాగిందన్నారు .వారిని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు నరేంద్ర మోడీ గతంలో కార్మికుల కాలు కడిగి రుణం తీర్చుకుందాం అన్నారు. కానీ వారికి మోసం చేసే విధంగా చూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ రాష్ట్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షపతి, ఆవాజ్‌సంఘం జిల్లా అధ్యక్షులు ఇక్బాల్,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటేశ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్, రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గణేష్, సత్త రాజయ్య, శ్రీనివాస్, సీఐటీయూ మండలకార్యదర్శి సంగీరాజు, టౌన్ కన్వీనర్ రమేశ్, స్వీపర్ సంఘం జనరల్ సెక్రెటరీ వడ్డమాన బాలరాజు, డీవైఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు రాజేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, కలుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఘనగాని మల్లేష్, వాలి, శివ,సీఐటీయూ నాయకులు రాజు, లక్ష్మయ్య, ఎల్లమ్మ సుగుణమ్మ, జహంగీర్, బాబు, అంజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రాజేష్‌చంద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను, గదులను, నివాస సముదాయాలను పరిశీలించారు.రికార్డులను తనిఖీ చేశారు.పోలీసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అధికారులు, పోలీస్ సిబ్బంది పారదర్శకంగా పనిచేయాలన్నారు.బాధతో పోలీసుల సహకారం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానించి ఆశాంతం వారి బాధను వినాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో నిఘా ఉంచాలని, నేరాలు అరికట్టడంలో ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌రెడ్డి, సీఐ మోతీరామ్, ఎస్సై లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసందర్భంగా గ్రామంలో బుధవారం సర్పంచ్ కోలాహలం లక్ష్మీ నర్సింహారాజు వీదిలైట్లు ఏర్పాటు, రహదారి మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యల్లవుల నాగయ్యయాదవ్, వెంకన్న, నాగులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

PRESS CLUB - MIRYA

నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయండి

- విలేకర్ల ముందు బాధితురాలి ఆవేదన

నవతెలంగాణ-మిర్యాలగూడ

నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితురాలు చెన్నూరి విమల కోరారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో సర్వేనెంబర్ 418 ఈ 1 లో 26 గుంటలు, 414 సర్వే నెంబర్లు 19 గుంటలు, ఇతర సర్వే నెంబర్లలో మరికొంత భూమి ఉన్నదని మొత్తంగా సుమారు రెండు ఎకరాలు ఉంటుందని తెలిపారు. వంశపారంపర్యంగా ఆ భూమి తన భర్త చెన్నూరి మురళీధర్ కు వచ్చిందని తెలిపారు. తన భర్త చనిపోవడంతో తనకు రావలసిన భూమి రాకుండా ఆ గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేశారని ఆరోపించారు. తన భూమి తనకు ఇప్పించాలని 2018 నుండి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు గతంలో ఆ భూమి ప్రొబిటెడ్ జాబితాలో ఉందని ఇటీవలనే ధరణి ద్వారా తొలగి పోయిందని చెప్పారు. తన భర్త పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద మార్చాలని ఎన్నిసార్లు అధికారులు కోరిన పట్టించుకోవడం లేదన్నారు. ఆ భూమిని తన పేరు మీద మార్చి పాస్ పుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని కోరారు.

బుద్ధవనం సందర్శించిన మహిళా కళాశాల హిస్టరీ విద్యార్థులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లోని బుద్ధ వనాని బుధవారం హైదరాబాద్‌కు చెందిన రాజ బహుదూర్ వెంకటరామరెడ్డి మహిళా కళాశాల హిస్టరీ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రొఫెసర్ డాక్టర్ హేమ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సందర్శించారు. బుద్ధ వనము చేరుకున్న వీరికి బుద్ధ వనం డిజైన్ ఇంచార్జ్ శ్యాంసుందర్రావు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. వీరు బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, స్థూప వనం, ధ్యాన వనం సందర్శించిన అనంతరం మహా స్థూపంలోని సమావేశ మందిరంలో కొద్దిసేపు ధ్యానం చేశారు. వీరికి బుద్ధవనం డిజైన్ ఇంచార్జ్, కళాశాల అధ్యయన కమిటీ సభ్యులు శ్యాంసుందర్రావు, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, బౌద్ధ చారిత్రక వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. అనంతరం వీరు నాగార్జున కొండ మ్యూజియంని సందర్శించారు. వీరితోపాటు కళాశాల ఫ్యాకల్టీ అనూష తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు, కట్టెల లోడుతో ముందు వెళ్తున్న ట్రాక్టర్ను ఓవర్ టేక్ చేయబోయి ట్రాక్టర్ను వెనుక నుండి ఢీ కొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ మచ్చ వెంకటయ్య (45) కట్టెల లోడు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయాలయ్యాయి. దీంతో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు మచ్చ మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ తెలిపారు.

దాక్యుమెంట్ పోయినది

కర్నే వీరారెడ్డి తండ్రి: లచ్చిరెడ్డి,వయస్సు: 65 సం॥లు, గ్రా॥ ఎల్‌బినగర్‌కు చెందిన డాక్యుమెంట్ నెం.6466 ఆఫ్ 2017 గలది ఎల్‌బినగర్ ఇంటి నుండి నేరేడుచర్లకు బైక్‌పై వెళ్తుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్వకేట్‌కు అందజేయగలరు.
యం.ఉమశంకర్‌రెడ్డి, అడ్వకేట్,మిర్యాలగూడ.
సెల్: 9866760068.

గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుండ్లపల్లి రవి బుధవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారిపడి గాయాలయ్యాయి.దీంతో క్షతగాత్రుడు భువనగిరి ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నాడు.విషయం తెలుసుకున్న గౌడ సంఘం వంగపల్లి అధ్యక్షులు కానుగు భిక్షంగౌడ్ పరా మర్శించారు. రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లను సవరించాలి

- స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు . బుధవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) నల్లగొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం విచారకరమన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి సబ్సిడీలు ఇవ్వకుండా కార్పొరేటీకరణ చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. పేదలు, వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టానికి 60 శాతం నిధులు తగ్గిస్తూ పథకాన్ని నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని చెప్పారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం ఆపాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను సవరించి ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలన్నారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలో జిల్లా కేంద్రానికి రావడానికి ఉన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లను డబల్ రోడ్లుగా మార్చాలని, దెబ్బతిని గుంతలతో అధ్వానంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలని, పాదయాత్రలు, మంత్రులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రధాన రహదారులు మినహా శివారు ప్రాంతాల అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, తదితర సమస్యలపై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, పాలడుగు ప్రభావతి, నల్లగొండ పట్టణ కార్యదర్శి ఎండీ.సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, నన్నూరి వెంకటరమణారెడ్డి, తుమ్మల పద్మ, నల్లగొండ, తిప్పర్తి, కనగల్లు మండల కార్యదర్శులు నలపరాజు సైదులు, మన్నె బిక్షం, కందుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల ఉపాధి కోసం ఉద్యమిస్తాం

- కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ ఎంవీ. రమణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

కల్లుగీత కార్మికులకు ఉపాధి కోసం ఉద్యమిస్తామని కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం బుధవారం మిర్యాలగూడలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని, వృత్తిలో ప్రమాదాలు జరగకుండా, మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకు ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితుల కనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలన్నారు. 2022-23 బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్‌కు ఇవ్వాలని కోరారు. జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, 560 జీఓ ప్రకారం చెట్లు పెంపకానికి ప్రభుత్వ భూమి ఇవ్వాలని జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇటీవల కేటీఆర్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని జిల్లాలో పాదయాత్ర నిర్వహిస్తామని ముందుగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పామనుకుండ్ల అర్జాలు, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, లింగస్వామి, కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య, నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులుభూపతి శ్రీనివాస్, దుర్గయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కోతలను ఆపి పంటలను కాపాడాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అక్రమ కరెంటు కోతలను ఆపి నీటి ఆధారిత పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో సబ్ స్టేషన్ ముందు ధర్నా చేసి ఆపరేటర్ సునీల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మండలంలోని వేల ఎకరాలు బోర్ మోటర్లతో సాగు చేస్తున్న రైతులు కరెంటు కోతల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పొలాలు పొట్టకు వచ్చిన దశలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక అయోమయానికి గురవుతు న్నారన్నారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని చెబుతూ తీవ్ర కరెంటు కోతలేంటని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నాణ్యమైన కరెంటును ఇవ్వాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలోనే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మడ్డి అంజిబాబు, జిల్లా నాయకులు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, మండల నాయకులు కొండమీది రాములు, చిన్నపంగి వెంకన్న, కొండమీది పిచ్చయ్య, నల్లబోలు గోపిరెడ్డి, వెంకన్న, మురళి, వెంకన్న, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిలో విద్యుద్ఘాతం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో 26వ వార్డు బాహార్‌పేట్ వంజరివాడలో మంగళవారం అర్ధరాత్రి బండారు చంద్రశేఖర్ ఇంట్లో విద్యుద్ఘాతమైంది. దీంతో ఇంట్లోని వారి కూతుళ్లకు చెందిన ఒరిజినల్ సర్టిఫికెట్లు,వస్తు సామగ్రి కాలిబూడిదయ్యాయి.ఎబ్బ వెంకటేశ్వర్లు సంఘటనాస్థలాన్ని పరిశీలించి ఫైరింజన్ వారికి సమాచారం అందించారు. దీంతో వారొచ్చి మంటలను ఆర్పివేశారు.బుధవారం కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్‌ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ ఘటన జరిగిన ఇంటిని సందర్శించారు.బాధితులను ఓదార్చారు.ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.పట్టణంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల విద్యుత్ సప్లై గృహాలకు సంబంధించి త్రీఫేస్ కరెంటు సప్లై జరగడం వల్ల వివిధ వార్డులలో గృహాలలో కరెంట్ షాక్ సర్క్యూట్ గురిగై ఇంట్లో ఉన్న టీవీలు,ఫ్రిడ్జ్‌లు, విద్యుత్ మీటర్లు కాలిబూడిదైన సంఘటనలు ఉన్నాయన్నారు.విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఆభాది ప్రాంతం సంబంధించి బాహార్‌పేట, హౌసింగ్ బోర్డ్,ఇందిరానగర్, పోచమ్మవాడ,న్యూరామ్‌నగర్,దోబీవాడకాలనీకు సంబంధించి ఒకేసారి త్రీఫేస్ కరెంటు సప్లై కావడం వల్ల ఇండ్ల మీద నుండి విద్యుత్ వైర్లు ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు ఆభాది ప్రాంతానికి సంబంధించిన విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయం ముందు ప్రజా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కాల్వ కిషోర్, పోత్నక్ భాస్కర్,తడకమల్ల రాజు, కాల్వ నాగరాజు,రవీందర్, చింటూ, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

వేదపాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్‌కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్‌కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ కుమారుడు చావాతారక్ నంద మూడవ పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్టలోని వేద పాఠశాలలో 60 మంది వేద పాఠశాల విద్యార్థులకు దోతిలు అందజేశారు.అనంతరం పుట్టిన రోజు సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్, సతీమణి డాక్టర్ చావా అశ్లేష, కుమార్తె చావ ఆకృతి,తారక్‌నంద, హాస్పిటల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధికూలీ మృతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన ఉపాధికూలీ రావుల యల్లమ్మ (48) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు.రోజు మాదిరిగానే ఉపాధిహామీ పనికి వెళ్లి అస్వస్థత గురైంది.చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు చెప్పారని గ్రామస్తులు తెలిపారు.మృతురాలు యల్లమ్మకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. భర్త పదేండ్ల కింద అనారోగ్యంతో మరణించాడు.ఆమె మృతదేహాన్ని ఏపీఓ ఈశ్వర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపూర్ సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్,ఉపసర్పంచ్ అవిరే పద్మ అప్పయ్య,వార్డు సభ్యులు కారింగుల లింగయ్య, ఎఫ్ఏ శోభ ఉన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన మంచాల మల్లయ్య కొద్దిరోజుల క్రితం చిట్యాల రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. మల్లయ్యది నిరుపేద కుటుంబం కావడంతో మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వైద్య ఖర్చులు నిమిత్తం లక్ష రూపాయల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. సంబంధిత ఎల్‌ఓసీ చెక్కును మల్లయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిలువేరు శేఖర్, గ్రంథాలయ కమిటీ చైర్మెన్ దాసరి నరసింహ, మంచాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

గురువారం 16 ఫిబ్రవరి 2023

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

నల్లగొండ కలెక్టరేట్ : గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాల కోసం అర్హులైన గిరిజన బాల, బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎస్పీ. రాజేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కయాకింగ్, కేనోయింగ్, సెయిల్లింగ్ క్రీడలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు. 31 ఆగస్టు 2023 వరకు 9 నుండి 11 సంవత్సరాల వయసు కలిగి ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న గిరిజన, బాలబాలికలు అర్హులని పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఎంపికలను ఈనెల 28న నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగి 4వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు ఆధార్, బోనఫైడ్, రెండు పాస్ ఫోటోలతో ఈనెల 20 నుండి 23 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 9966394804 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

ఈ నెల 17 న జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్ పెద్దబండ, మిర్యాలగూడరోడ్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులతో పాటు జిల్లా ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యుల సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మిరియాల భరత్, సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, వడ్లమూడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సామూహిక అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఫోక్సో చట్టం ప్రకారం ఆర్థిక సహకారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గుర్రంపోడు మండలం మైలాపురం గ్రామానికి చెందిన బొంత కావ్యను నమ్మించి అంగడిపేట స్టేజి వద్ద అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, మరణించిన కుటుంబానికి 20 లక్షల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు, బాలికలపై లైంగిక దాడులు, హత్య చేసిన ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, అలాగే మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కావ్య కేసును ప్రత్యేక కోర్టు ద్వారా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది దర్శనం నరసింహను నియమించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావ్య తండ్రి యాదయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

17న సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ

ఈనెల 17 న ఉదయం 10.30 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులతో పాటు జిల్లా ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు. సమావేశం పెద్దబండ, మిర్యాలగూడ రోడ ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సభ్యులందరూ సకాలంలో హాజరు కాగలరని కోరారు.

మను స్మృతికి వ్యతిరేకంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-దామరచర్ల

మను సంస్కృతిని వ్యతిరేకిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో దామరచర్లలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేముడాల పరుశురాములు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 1776లో మను అనే ఋషి రాసిన మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ యూనివర్సిటీ లాల్స్ పాఠ్య యాంశంగా ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. దీనికి వ్యతిరేకంగా దామరచర్లలో నిరసన వ్యక్తం చేసినట్లు చెప్పారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో మార్పు చేయాలనే కుట్రలో భాగంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరికీ ఇబ్బందులు కలిగించే మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుక రావడం భారత రాజ్యాంగాన్ని ముమ్మాటికి రద్దు చేయడమే అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులపై, అత్యాచారాలు, దాడులు, కుల, దురహంకార హత్యలు, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు అనేకం జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎప్పుడో పూర్వకాలపు మన ధర్మ శాస్త్రాలు రెండు వేల పైచిలుకు ఉన్న శ్లోకాలు ముందుకు తీసుకురావడం ప్రజల మధ్య చీలిక తీసుకురావడం కోసం విభజించి ప్రజల్ని వేరువేరుగా కులాలుగా, మతాలుగా, చూడడం వల్ల ప్రజల ఐక్యత అభివృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లంపల్లి పాపారావు, కేవీపీఎస్ దామరచర్ల మండల అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు కార్యచరణతో సిద్ధంగా ఉండాలి

- ఈసారీ పాత కాంట్రాక్టర్లే కొనసాగింపు
- 13.27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా
- నిర్వాహకులకు శిక్షణా తరగతులు
- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఏప్రిల్ మాసంలో ప్రారంభం కానున్న యాసంగి సీజన్ 2022-23 ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాలశాఖ, వ్యవసాయశాఖ, మార్కెటింగ్, సహకారశాఖ, రవాణాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యాసంగి సీజన్ 2022-23 ఏప్రిల్ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు కార్యాచరణతో అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ అంచనా మేరకు జిల్లాలో సుమారు 5 లక్షల 31 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, 13 లక్షల 27 వేల 500 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగిందని, ఇందులో 10 లక్షల 62 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వరి ధాన్యం, 2 లక్షల 65 వేల 500 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారని తెలిపారు. ఉత్పత్తి అయిన దాన్యంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ లు చర్చించు కొని,అనువైన ప్రదేశంలో కొనుగోలు కేంద్రం లు ఏర్పాటుకు జాబితాను పంపించాలని సూచించారు. గన్ని సంచులు సేకరించుకోవాలని, ఇప్పటికే 70 లక్షల గన్ని సంచులు అందుబాటులో ఉన్నవని, ఇంకా రెండు కోట్ల గన్ని సంచులు అవసరం ఉందని, గన్ని సంచులు సమకూర్చు కొవాలని పౌర సరఫరాల డీఎంను ఆదేశించారు. వానాకాలం సీజన్‌లో ఎంపిక చేసిన పదిమంది కాంట్రాక్టర్లు యాసంగి సీజన్లో కూడా కొనసాగుతారని, అవసరమైన లారీలను ధాన్యం రవాణాకు సరఫరా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కలిగించాలని ఆయన అన్నారు. యాసంగికి కావాల్సిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని, పౌర సరఫరాల డీఎం నాగేశ్వర్ రావు, వ్యవసాయశాఖ జేడీ.సుచరిత, మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి, నల్గొండ,మిర్యాలగూడ రైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నరసింహాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజల నుండి తెలుసుకొని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ చింతల లింగయ్య, వార్డు సభ్యులు కుంచం ఉపేందర్, గ్రామ పెద్దలు, మాలగ సత్తిరెడ్డి,మాలె వెంకటరెడ్డి, కందికంటి లింగయ్య, షేక్ దస్తగిరి, కోడదల సైదులు, సాయిరెడ్డి,శ్రవణ్, నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బైకు దొంగలు అరెస్ట్

- 5 బైకులు, సెల్‌ఫోన్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీఐ సురేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బైకు దొంగలు ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద 5 బైకులు, ఒక సెల్ ఫోను స్వాధీనపరచుకున్నట్లు టూ టౌన్ సీఐ నిగిడాల సురేష్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని దుర్గా నగర్‌కు చెందిన శశి ప్రీతం, అశోక్ నగర్‌కు చెందిన పాతులోతు గౌతం, బాపూజీ నగర్‌కు చెందిన సకినాల మణిదీప్ నాయుడు ముఠాగా ఏర్పడి చెడు అలవాట్లకు బానిసై దొంగతనాలు చేశారని తెలిపారు. గత ఆరు నెలల నుండి మిర్యాలగూడ దామరచర్ల ప్రాంతాలలో ఉదయం రాత్రి వేళలో పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్‌ను దొంగతనం చేసేవారని తెలిపారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఆ సమయంలో పల్సర్ బైక్‌పై వచ్చిన ముగ్గురు పోలీసులు చూసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా వారిని పట్టుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపినట్టు చెప్పారు. వీరి వద్ద ఐదు బైకులు, ఒక సెల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నామని, వాటి విలువ సుమారు రూ.లక్ష 85,000 ఉంటుందన్నారు. డీఎస్పీ వెంకటగిరి ఆధ్వర్యంలో కేసును దర్యాప్తు చేశామని, ఎస్సై కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కేసును చేదించారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇండ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లు లేని నిరుపేదలు ఈ నెల 16 నుండి చిట్యాలలోని తహసీల్దార్ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కేసీఆర్‌తోనే రజకుల అభివృద్ధికి సాధ్యం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రజకుల అభివృద్ధి సాధ్యమవుతుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో రూ.57 లక్షలతో బీసీ సంక్షేమ శాఖ, రజక ఫెడరేషన్ సమన్వయంతో పట్టణంలోని 28వ వార్డులో బెంగళూరు తరహా ఆధునిక దోబీ ఘాట్‌ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రజకులు మురికి కాల్వలో బట్టలు ఉతికి అనారోగ్యానికి గురి కాకుండా, హార్దికంగా బలోపేతానికై ముఖ్యమంత్రి కేసీఆర్ బెంగళూరు తరహా ఆధునింక దోబిఘాట్ నిర్మాణం 100శాతం సబ్సిడీతో నిర్మించడంతో పాటు లక్ష మందికిపైగా నెలకు 250 ఉచిత విద్యుత్ యూనిట్లు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో రజకులకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందించారన్నారు. కేంద్రంలో బీజేపీ బీసీ వ్యతిరేకత విధానం పాలన సాగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణ చారి, జిల్లా వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి, పుష్పలత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు, నాయకులు కంది సూర్యనారాయణ, కౌన్సిలర్లు ఎడ్ల శీను, కొమ్ము నాగలక్ష్మి, వట్టిపల్లి శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, ఊట్కూరు వెంకటరెడ్డి, రజక సంఘం నాయకులు చిలకరాజు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మూగజీవాలలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మూగజీవాల వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భకోశ వ్యాధుల బారిన పడకుండా చూసుకొని ఈ అవకాశాన్ని సద్వినం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బురి యాదయ్య, వార్డ్ మెంబర్లు పంగ రమేష్ పాల సంఘం చైర్మెన్ అలుగుబెల్లి అనంతరెడ్డి రాజిరెడ్డి, డీవీఏ హెచ్ ఓ డాక్టర్ యాదగిరి, పశువైద్యాధికారులు ఏ.రవి, కట్ట జోష్న, వైద్య సిబ్బంది, జ్యోతి, సుజాత, అనిత, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉచిత కిట్లు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన మందులతో కూడిన కిట్లను బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, డాక్టర్ నగేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీ వారిగా అందరికీ ఈ కిట్లను పంపిణీ చెస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, ఉప సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, సూపర్ వైజర్లు స్లీవమ్మ,సెల్లా స్టాప్ నర్సు కావేరీ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు- మన బడి తనిఖీ

- పాత ఫర్నీచర్‌ను సమీపంలోని అవసరమైన పాఠశాలలకు తరలించాలి
- రికార్డ్ రూం నిర్వహణ మెరుగుపర్చాలి
- కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి
- నార్కట్‌పల్లిలో విస్తృత పర్యటన, పలు అభివృద్ధి పనులు తనిఖీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా నార్కట్ పల్లి మండలంలో మోడల్ పాఠశాలలు ఇటీవల మౌలిక సదుపాయాలు కల్పించి ప్రారంభించిన నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ఎల్లారెడ్డి గూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణా రెడ్డి తనిఖీ చేశారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం, ఏపీ లింగోటం గ్రామంలో క్రీడా ప్రాంగణం పరిశీలించారు. అధికారులతో మండలంలో అమలవుతున్న అభివృద్ధి పనులు ప్రభుత్వ పథకాలు రికార్డుల నిర్వహణపై పరిశీలన రివ్యూ చేశారు.

పాత పర్నిచర్ సమీపంలోని అవసరమైన పాఠశాలలకు తరలించాలి

మన ఊరు మన బడి,మన బస్తీ మన బడి కార్యక్రమంలో ఈ పాఠశాలలకు టాయిలెట్‌లు, పర్నిచర్,పెయింటింగ్,రిపేర్ లు, ప్రహరీ గోడ తదితర మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి మన బస్తీ మన బడి లో కల్పించిన సదుపాయాలు నిర్వహణ ఇలాగే కొనసాగాలని, విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ కోరారు. ఈ పాఠశాలల్లో ఉన్న పాత పర్ని చర్ సమీపం లోని అవసరమైన పాఠశాలలకు తరలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల బలపడం కోసం కృషియాలని సూచించారు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రికార్డ్ రూం నిర్వహణ మెరుగు పరచాలి

నార్కట్ పల్లి తహశీల్దార్ కార్యాలయం సందర్శించి ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లు, దరఖాస్తులు పరిష్కారం, సమస్యలపై సమీక్షించారు. రికార్డ్ రూం పరిశీలించి నిర్వహణ మెరుగు పరచు కోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఎం.పి.డి. ఓ కార్యాలయం సందర్శించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లేబర్ టర్నోవర్,బృహత్ పల్లె ప్రకృతి వనాలు,తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పై సమీక్షించారు.మండలం లో 5 బృహత్ పల్లె ప్రకృతి వనంలు ఏర్పాటు చేయ వలసి వుండగా రెండు బృహత్ పల్లె ప్రకృతి వనం లు ఏర్పాటు చేసినట్లు,బ్రాహ్మణ వెల్లంల లో ఏర్పాటు పూర్తి కాగా,నార్కట్ పల్లి మొక్కలు నాటడం ప్రగతి లో వుందని ఎంపీడీఓ వివరించారు. మిగతా మూడు బృహత్ పల్లె ప్రకృతి వనంలు ఏర్పాటుకు స్థలాలు గుర్తించి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలం లో బుధవారం సరాసరి 22 లేబర్ టర్నొట్ వుందని,ప్రతి రోజూ జి.పి.లో లేబర్ టర్మొట్ 50కు పెంచాలన్నారు. ఏ.పి.లింగోటం లో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణం తనిఖీ చేశారు. చుట్టూ ప్లాంటేషన్ చేసి ఉపయోగం లోకి తీసుకు రావాలని ఎంపీడీఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి గౌడ్, తహశీల్దార్ సైదులు, ఎంఈఓ నర్సింహ, డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్, ఏ పీ ఓ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పండుగకు పగడ్బందీగా ఏర్పాట్లు

- ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని పానగల్‌లో గల ఛాయా, పచ్చల సోమేశ్వరాలయం దేవాలయాల వద్ద పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణాచారి తెలిపారు. మరో రెండు రోజుల్లో మహాశివరాత్రి పండగ ఉన్నందున మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్కడ చేపట్టిన పనులను బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్ సెంటర్ నుండి ఛాయా, పచ్చల సోమేశ్వరాలయం వరకు వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, వాటితోపాటు పానగల్ కట్టపైన కూడా వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, ప్రజలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విధిగా సూచిక బోర్డులను, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. 50 మంది సిబ్బందితో ఎప్పటికప్పుడు దేవాలయాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. బారికేట్ల ఏర్పాటు వీఐపీల పార్కింగ్ సంబంధిత విషయాలపై దేవాలయ చైర్మెన్ జీ. అనంతరెడ్డి తో చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈలు వెంకన్న, నరసింహారెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు మూర్తుజా, శంకర్, హరితహారం, శానిటరీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లాలాదేవీలు ఎంతో సులభతరం

- ఆర్డీవో జయచంద్రారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

డిజిటల్ లావాదేవీలు ఎంతో సులభతరం, సురక్షితమని, కాగా వాటి నిర్వహణలో జాగ్రత్త పాటించాలని నల్లగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి జయ చంద్రరెడ్డి అన్నారు. దేశమంతటా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగించి నగదు రహిత డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలన్న సంకల్పంతో భారతీయ రిజర్వు బ్యాంక్ 2023 ఫిబ్రవరి 13 నుండి 17 వరకు "మంచి ఆర్థిక క్రమ శిక్షణే మనకు రక్షణ" అనే నినాదంతో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్ నుండి నిర్వహించిన 2 కిలోమీటర్ల వాకాథాన్‌ను ఆర్డీఓ ఎస్‌బీఐడీ జీఎం ప్రశాంత్ కుమార్ బారియర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రజలను ఆర్థిక అక్షరాస్యత వైపు నడిపించాలని వ్యూహంతో రిజర్వు బ్యాంకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇప్పుడు మీ చేతి వేళ్ళ ద్వారా డిజిటల్ బ్యాంకింగ్‌ను 365 రోజులు 24 గంటలు నెఫ్ట్,ఆర్‌టీజీఎస్, ఐఎంపీస్, యూపీఐల ద్వారా నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. అయితే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ ఓటీపీలు కాని, పిన్ నెంబర్లు కానీ గోప్యంగా ఉంచాలని, ఉచితంగా వచ్చే డబ్బులకు ఆశపడి వివిధ లింకులను తెరిచి మోసపోవద్దని అన్నారు. మోసపోయినట్లు భావిస్తే 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ ర్యాలీలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్, ఎస్‌బీఐఆర్‌ఎం విజయ్‌కుమార్, నాబార్డు డీడీ ఓ.వినయ్ కుమార్, జిల్లా క్రీడలు యువజన అధికారి మక్బూల్ అహ్మద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shrirarn Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, Smt. Deshagoni Manasa, W/o. Sudhakar, aged about 36 years, Occupation: Household, R/o. H.No.3-40, Polkampally Village and Post, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY

All that the House (to be assessed to property tax and to be allotted door nurnber) on Plot bearing No.55, in Survey No.237/AA/E, admeasuring an area of 156.0 square yards or to equivalent to 130.41 square meters, Situated at Choutuppal Village and Municipality, Choutuppal Mandal and SRO, Yadadri-Bhongir District and bounded by:- North : Plot No.54 of Vuppu Veeraiah, South : 15" Wide Road, East : 20" Wide Road, West : 12" Wide Road, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M. VANAMA RAJU
Advocate, Hyderabad.
Mobile No. : 9963874156

IN THE COURT OF THE HON'BLE XI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS; AT; HYDERABAD.
O.P.No. 1052 of 2021

Between:-
Sankati Rajesh ....Petitioner.
And
Vibhudi Swarupa and others.
..Respondents

To:
Respondent No.3:
G. Tharun S/O Redya,Age: Major, Occ: Driver of maruthi car bearing No. TS-28K-3590,R/O: H.No. 23-1-31, Srinivasa Nagar, Paloncha, Bhadradri, Telangana-507-115.

Please take notice that the above case filed for compensation under motor vehicle act, against you and others by the petitioner and the said case has been posted to 20.02.2023 for your appearance before this Hon'ble court therefore you are here by summoned to appear before the above cited Hon'ble court on 20.02.2023 at 10.30 a.m., either in person or through duly instructed advocate failing which an exparte order will be passed against you.

"BY ORDER OF THE COURT"

MAMIDI, SRINIVAS,
Advocate.
R/O; Flat No. 203,R.K.Residency,
Medipally,Uppal, Hyderabad.
Cell No. +919010025560.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, Smt. Potta Vijaya Lakshmi, W/o. Potta Pandu, aged about 30 years, Occupation: House wife, R/o. H.No.2-97, Jaikesaram Village and Post, Choutuppal Mandal, Yadadri-Bongir District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property.

SCHEDUE OF PROPERTY

All that the piece and parcel of Dilapidated House now in the shape of open plot bearing H.No.2-105, Assessment No.250, admeasuring 194 square yards or its equivalent to 162.18 square meters, Situated at Jaikesaram Village and Grampanchayat, Choutuppal Mandal, Yadadri-Bhongir District and bounded by:- North : House of Potta Venkataiah, South : 18" Wide Road, East : 18" Wide Road, West : Open Plot of Kasulabadha Anjaiah, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M. VANAMA RAJU
Advocate, Hyderabad.
Mobile No. : 9963874156

PUBLIC NOTICE

The General Public Is hereby informed that our client M/s. Shriram Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, Smt. Mahammad Jangeer Bee, W/o. Late Mahammad Mehaboob, aged about 56 years, Occupation: House hold, R/o. H.No.7-6, Thangadpally, Choutuppal Municipality and Mandal, Yadadri-Bhongir District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property.

SCHEDUE OF PROPERTY

All that the piece and parcel of the House bearing H.No.6-102, Constructed with Mud Walls and Banglore Tiles Roof, built up area 900 square feet, Ground Floor, total area (including built up area and open place), 100 square yards or its equivalent to 83.60 square meters, Situated at Gramakantam, Thangadpally, under Choutuppal Municipality Limits and Choutuppal Mandal, under Municipality of Choutuppal, Yadadri-Bhongir District and bounded by:- North : 10" Wide Road, South : House of Sahad Ali, East : House of Akula Buchaiah, West : House of Kancharla Venkataiah, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M. VANAMA RAJU
Advocate, Hyderabad.
Mobile No. : 9963874156

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం 16 ఫిబ్రవరి 2023

వైద్య సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి: ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకూడదని లక్షల ఖర్చు చేసి మందులు పంపిణీ చేసినప్పటికీ వైద్యులు అందుబాటులో ఉండక పేద ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.దీనికి నిదర్శనం బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన పేద రోగులకు పంపిణీ చేయాల్సిన రూలక్షల విలువ చేసే మందులను పంపిణీ చేయకుండా నిలువ ఉంచడం వలన ఎక్స్పైరీ డేట్ అయిపోవడం వలన వైద్యశాల ఆవరణలో దర్శనమిస్తున్నాయి.ఈ విషయాన్ని స్థానిక విలేకర్లు ప్రశ్నించగా సూర్యాపేట జిల్లా వైద్యాధికారి తనిఖీ నిర్వహించారు.ఈమేరకు వారి సమాధానం దాటవేస్తున్నట్టు తెలిపారు.కావున కలెక్టర్ పూర్తి సమగ్ర సర్వే నిర్వహించి స్థానిక వైద్య సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాలధనుంజయనాయుడు, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సరికొప్పులనాగేశ్వరరావు,సీపీఐ జిల్లా నాయకులు రావులసత్యం,కత్తి శ్రీనివాస్‌రెడ్డి, బీఎస్పీ నాయకులు జిలకర రామస్వామి, తక్కెళ్ళ నాగార్జున, పల్లెపంగు వెంకన్న, ఏపూరి చారి, చెనగాని సైదులు,ఎస్‌కె.సైదా, అరిబండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఉత్తమ్ సహకారంతో గిరిజన తండాల అభివృద్ధి

నవతెలంగాణ-పాలకీడు

నల్లగొండ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గిరిజన తండాలలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్ స్పష్టం చేశారు. బుధవారం పాలకవీడు మండలం దేవ్లా తండాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి రూ. 8 లక్షలు మంజూరు కాగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. తండాలు, గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శించారు. కోరిన వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎంపీ ఉత్తమ్‌కు పాలకవీడు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవ్లా తండా, బెట్టే తండా సర్పంచులు మాలోతు సుమన్, మాలోతు మోతిలాల్‌నాయక్, మాజీ ఎంపీటీసీ నరసింహారావు, బాబు నాయక్, ఉపసర్పంచ్ బానోతు సైదా, కోటియా నాయక్, భాస్కర్ శంకర్, నరసింహ, బాలు, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంస్కృతిని కాపాడిన సంత్‌సేవాలాల్

నవతెలంగాణ-తుంగతుర్తి

గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సంతు సేవాలాల్ మహరాజ్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి వేడుకలను మండలపరిధిలోని దేవునిగుట్టతండాలో సర్పంచ్ గుగులోతు ఈరోజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా బంజారా మహిళలు సంప్రదాయ వేషధారణలో ఆటలు ఆడుతూ భోగ్ బండార్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సేవాలాల్ గిరిజనుల అభ్యున్నతి కోసం పని చేశారని, ఆయన దైవాంశ స్వరూ పులన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్,దేశ్య, జగన్, రామ్‌లాల్, పూజారి బాలాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మోతె: గిరిజన ఆరాధ్య దైవమైన శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని మండలపరిధిలోని రాంపురంతండాలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంగోతు నాగునాయక్,ఎంపీటీసీ కవిత మహేందర్, దేవేందర్‌నాయక్, మోహన్,లక్ష్మణ్,రాందాస్, సురేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం సంత్ సేవాలాల్ 284వ జయంతి ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య పాండు నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలునాయక్, గిరిజన గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భిక్షం నాయక్, దుబాయ్ నాయక్, నాగమణిబాయ్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మున్సిపాలిటీ పరిధిలోని చౌరస్తాలో బుధవారం బంజారాల ఆరాధ్యదైవం సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి మాట్లాడారు.బంజారాలు లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సేవకులు, దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త అని అన్నారు.సేవాలాల్ జీవితం అందరికీ ఎంతో ఆదర్శప్రాయమన్నారు.బంజారా ప్రజలు ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా నియమ నిబంధనలు పాటిస్తూ ఎదగాలని, వారి జీవనం ఉన్నతస్థాయిలో ఉండాలని కోరేవారన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చునాయక్ మాట్లాడుతూ బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. కన్నారెడ్డి కుంట గ్రామ సర్పంచ్ లకావత్ శ్రీనునాయక్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో సంభవించిన ఓ కరువుతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న బంజర జాతికి ధైర్యం, భరోసాను అందించి భవిష్యత్‌కు బాట వేశారన్నారు.అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, నరోత్తంరెడ్డి,కిష్టునాయక్, జుమ్మిలాల్‌నాయక్,యాకుబ్‌నాయక్, నాని, త్రిశూల్, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 284వ సేవాలాల్ జయంతి ఉత్సవాలు, బంజారా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ 284వ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా భూక్య చంద్రమౌళిని నియమించినట్టు తెలిపారు. ఈనెల 22న బంజారా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరవుతున్నట్టు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను గ్రామపంచాయతీలుగా ఇవ్వడమే కాకుండా గిరిజన పంచాయతీ భవనాల నిర్మాణం కోసం 26 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. పోడు భూముల సమస్యలను తీర్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి జెడ్పీటీసీ బాణావత్ జగన్, మాజీ ఎంపీపీ కొండానాయక్, భూక్య చంద్రమౌళి, నగేష్, రాథోడ్, కృష్ణ నాయక్, బీ.వెంకటేశ్వర్లు, నవీన్ నాయక్, రవీందర్ నాయక్, తులసి రామ్ నాయక్, నాగరాజు, శోభన్, నరి నాయక్, పాండు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. బుధవారం ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడ్డుబిల్లు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించే వరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలు నాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్‌డీ.రన్ మియా, శాంతకుమారి, పద్మ, ధనమ్మ కళావతి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు అన్ని అనుమతిపత్రాలు కలిగి ఉండాలి

- రోడ్డు భద్రత అందరి బాధ్యత
- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

వాహనదారులు అన్ని అనుమతిపత్రాలు కలిగి, లైసెన్స్, ఇన్సూరెన్స్, బండికి నెంబర్‌ప్లేట్ కలిగి ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన జిల్లా పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమై, ప్రజలను భాగస్వాములను చేసి స్నేహపూర్వక పోలీసింగ్ చేయాలని కోరారు.అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలన్నారు.గ్రామాల్లో, కాలనీల్లో, వ్యాపార సముదాయాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు కృషి చేయాలని, ప్రజలకు వ్యాపారులకు సీసీటీవీ కెమెరాల ఉపయోగం అవశ్యకతను అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటలిజెన్స్ బాగా సేకరించాలని ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, అక్రమ వ్యాపారాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు పటిష్టం చేయాలన్నారు. వాహనాల తనిఖీల సమయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు.అదేవిధంగా ప్రతిరోజూ జిల్లా అంతటా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దన్నారు. పోలీసింగ్ విధి విధానాలపై స్టేషన్ నిర్వహణపై డీఎస్పీలు,సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలని సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు అందించాల న్నారు.ఈ సమావేశంలో డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, ఏవో సురేష్‌బాబు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజేష్, అంజనేయులు, శివశంకర్, పీఎన్‌డీ.ప్రసాద్, నాగార్జున, రాజశేఖర్, గౌరీనాయుడు,ఆర్‌ఐలు శ్రీనివాసరావు, శ్రీనివాస్, నర్సింహారావు, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్,ఎస్సైలు, ఐటీ కోర్, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

2024లో ఎన్డీఏ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం ఖాయం

- ప్రజాస్వామ్య దేశమా?డిక్టేటర్ రాజ్యమా?
- మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు

నవతెలంగాణ-సూర్యాపేట

సన్నాహాక సమావేశము
తేది:

ప్రధాని మోడీ నియంతను పాలనకు 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి తీరుతారని రాజ్యసభ మాజీ సభ్యులు వి.హనుమంతరావు అన్నారు.బుధవారం ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్తా మార్గమధ్యలో జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం రాజకీయ నాయకులనే కాకుండా మీడియాను సైతం ఇబ్బంది పెడుతుందని విమర్శించారు. ప్రధాని మోడీ దుశ్చర్యలను ప్రజలకు తెలియజేస్తే మీడియాపై ఐటీ చేయడం దుర్మార్గమన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో ప్రభుత్వాలను పడగొట్టడం లేదా అధికార పార్టీ నాయకులను కొనుగోలు చేయడం లాంటి రాజకీయాలు మాత్రమే చేస్తుందని ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు.కాంగ్రెస్ హయాంలో ఏనాడు స్వతంత్ర సంస్థలపై ఆంక్షలు విధించలేదన్నారు.మీడియాపై ఐటీ దాడులు ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.దేశంలో డిక్టేటర్ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.ప్రజల సొమ్మును కేంద్రప్రభుత్వం కార్పొరేట్‌శక్తులకు అప్పనంగా తాకట్టు పెడుతుందని ధ్వజమెత్తారు.ఐటీదాడుల పేరుతో మీడియాపై బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీబీసీపై దాడులను అన్ని మీడియా సంస్థలు వ్యతిరేకించాలని సూచించారు. ప్రతిపక్షాలను అవినీతి పేరుతో విచారణసంస్థలతో ఇబ్బంది పెట్టే బీజేపీ స్వపక్షంలో ఆ పార్టీ నాయకులు అవినీతి చేస్తే ఎలాంటి విచారణ ఉండదని పేర్కొన్నారు.వేల కోట్లు దోచుకుంటున్న అదానిపై ఎందుకు విచారణ చేపట్టడం లేదో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.లలిత్ మోడీ,విజయ్ మాల్యా నల్లధనాన్ని వెనక్కి ఎందుకు తీసుకురాలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వేళ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు సరికాదన్నారు.కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కింది స్థాయి కార్యకర్తలు డీమోరలైజ్ అవుతున్నారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో వివాదాలు, తగాదాలకు దూరంగా ఉండి కలిసి పనిచేయాలని,పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, అక్కెనపల్లి జానయ్య,నరేందర్‌నాయుడు, ఆలేటి మాణిక్యం, నాగులవాసు, గడ్డంవెంకన్న, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలో భాగంగానే మనుస్మృతి పుస్తకావిష్కరణ

- మనువాదుల కుట్రలను ప్రతిఘటించాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనుస్మృతి ని అమలు చేయాలనే ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలో భాగంగానే హైదరాబాదులో మనుస్మృతి పుస్తకాన్ని ఆవిష్కరించారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి విమర్శించారు.మనుస్మృతి పుస్తకావిష్కరణకు నిరసనగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక రైతుబజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు మనుస్మృతి ప్రతులను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ పరిపాలన కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు.మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన నుండి భారత రాజ్యాంగాన్ని మార్చి వేయాలనే కుట్రలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ దేశంలో అసమానతలు సృష్టించే మనస్మృతిని మళ్లీ ఆవిష్కరణ చేయడానికి చూస్తే ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలో భాగంగానే ఇలాంటి ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా బతకాలని సూచించిన అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవ లన్నారు. రాజ్యాంగరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు మనువాదుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపుని చ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసైగలతో హమారా ప్రసాద్ అనే దుర్మార్గుడు అంబేద్కర్ని అవమానపరుస్తూ వ్యాఖ్యానాలు చేశాడని పేర్కొన్నారు.హమారా ప్రసాద్ వ్యాఖ్యలను ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.వెంటనే అతన్ని శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉదయ్,రవి, నాగరాజు, నరేష్‌నాయక్, మరికంటి మహేష్, మల్లెల మధు,వినోద్, ముత్యాలు, మంద సతీష్,రెడపంగ రమేష్, శ్రీకాంత్,సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్ మహారాజ్ అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని భవాని నగర్‌లో సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహభోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ సర్కారు గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికారంగా నిర్వహిస్తోందన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్ కుమార్, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, గిరిజన నాయకులు ధరావత్ హాజీనాయక్, భట్టు శివాజీ నాయక్, భూక్యా హనుమా నాయక్, మలోతు సైదా నాయక్, దశరథ్ నాయక్, లచ్చిరామ్, నందు లాల్, శరన్, గుగులోతు శ్రీను, పద్మ, కోటియా, రాజు, రఘు,రాము, జగ్గూ భావసింగ్, ప్రతాప్, రాంప్రసాద్, పవన్ రాథోడ్, భూక్య వెంకన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు, సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖముల ఆక్రమణను అరికట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని నల్లచెరువు, చౌదరి చెరువు కింద ఉన్న స్థలాలు, తూములను కొందరు కబ్జాదారులు ఆక్రమించుకొని కడీలు వేసి ప్లాట్లుగా మార్చుకుంటూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, వాటిని మున్సిపాలిటీ వారు అడ్డుకోవాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సారగండ్ల కోటి కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.రామానుజులరెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.నల్లచెరువు కింద ఉన్న నల్లచెరువు వాగు భీమవరం రోడ్డు వాగు పూడుకపోయి చెరువులోని నీరు రోడ్డు మీదకు వచ్చి ప్రజా రవాణా వ్యవస్థకు అంతరాయం కలుగుతుందన్నారు. వెంటనే వాగును పునరుద్ధరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా చౌదరిచెరువు అలుగు దిగువ భాగం మొత్తం ఆక్రమించి ప్లాట్లు చేసి అక్రమకట్టడాలు నిర్మిస్తున్నారని వెంటనే వాటిని ఆపాలని జాతీయ రహదారి వెనుక భాగాన ఉన్న చెరువు భూములను సైతం ఆక్రమించారన్నారు.మానసనగర్‌లోని హైవే బ్రిడ్జి పక్కన చెరువు భూమిని కబ్జా చేసి అటువైపు ఇటువైపు మట్టిని పోసి భూమిని ఆక్రమించుకుంటున్నారని తెలిపారు.ఆక్రమించిన భూమిలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయన్నారు. సరస్వతి పాఠశాల పక్కన ఒకటవతూము పంటకాలువ దగ్గర ఆక్రమించారని, తిరిగి ఆ పంటకాలువలను పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకన్న, ప్రధానకార్యదర్శి సందనబోయిననాగరాజు, కోశాధికారి ఇండ్లసురేష్, డైరెక్టర్లు కోల నిరంజన్, మోర జానకిరాములు, నల్లమేకల అంజయ్య, ఇండ్ల లక్ష్మమ్మ, మారిపెద్ది ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్యుత్ కోతలు

నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీలో ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి నిరంతర ఉచిత కరెంట్ ఇస్తున్నామని మాటల కోతలు చెబుతున్నా గ్రామాల్లో అప్రకటిత కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయరంగానికి ఇస్తున్న విద్యుత్‌లో కొద్దిరోజులుగా కొనసాగుతున్న విద్యుత్ కోతలను నివారించాలని కోరుతూ బుధవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్‌ఈకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్య యాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌కుమార్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగారి వినయ్‌గౌడ్, తెలంగాణ జన సమితి పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ సతీష్‌నాయక్, మైనార్టీ నాయకులు ఖలీల్, నాయకులు సుమన్, కృష్ణ, అశోక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠదామ నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వైకుంఠదామ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.బుధవారం సద్దల చెరువు వద్ద నిర్మిస్తున్న ఆధునిక వైకుంఠదామ పనులను పరిశీలించి మాట్లాడారు.దీనిలో మొక్కలను పెంచి ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించాలని సూచించారు.వైకుంఠదామం యొక్క ఎంట్రన్స్ ప్లాజా సుందరంగా ఉండాలన్నారు.దీనిలో నిర్మిస్తున్న శివుని విగ్రహాన్ని అలాగే కోల్డ్‌స్టోరేజ్, టాయిలెట్స్, దింపుడుగల్లం, పూజ మండపం, అంతర్గత రోడ్లు, విద్యుత్ క్రిమిటోరియం పనులను పరిశీలించారు.పనులను వేగవంతం చేసి తొందరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంతకేశవ్, మున్సిపల్ డీఈ జీకే.దుర్గాప్రసాద్, ఏఈ సంపత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-పాలకీడు

మండల పరిధిలోని భవానిపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పరిసర గ్రామాల నుండి 350 మందికి పైగా ప్రజలు ఈ వైద్య సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఈ శిబిరాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావులు వైద్యులతో కలిసి ప్రారంభించారు. మిర్యాలగూడకు చెందిన బాలాజీ హాస్పిటల్ వైద్య బృందం, ఉచిత వైద్య చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి మందులు సరఫరా చేశారు. సమీప గ్రామాలైన రావి పహాడ్, శూన్య పహాడ్, జాన పహాడ్, మహంకాళి గూడెం, చెరువు తండా, కల్ మేడ్ తండాల నుండి, వచ్చిన ప్రజలకు రవాణా సౌకర్యం, భోజన వసతిని యాజమాన్యం కల్పించింది. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ సూర్యనారాయణ, వివిధ శాఖలకు చెందిన మస్తాన్, పీఎస్ రావు, జగన్, నరసింహరెడ్డి, రమణ, ప్రవీణ్‌కుమార్, శ్రీనాథ్, రమేష్ లతోపాటు వైద్యులు పీ. సునీత, శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, గోపీనాథ్, సంతోష్, అక్షిత, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలను జడ్పీ సీఈవో సురేష్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాల గురించి పాఠశాల అభివృద్ధి గురించి స్థానిక ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి ఒక్క మెటీరియల్స్ విద్యార్థులకు అందజేయాలని, మధ్యాహ్న భోజనం మెనూపకారం విద్యార్థులకు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో వనజ, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, పీఏసీఎస్ చైర్మెన్ శంబిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీరాం, అంగన్వాడీ టీచర్ సురభి, సునీత, ఆయా లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్.అంబేద్కర్‌ను దూషించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వినతి

నవతెలంగాణ-అడ్డగూడూర్

భారత రాజ్యాంగ పితామహులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి అంబేద్కర్ జీవించి నా కాలంలో నేను ఉంటే, గాంధీజీని చంపిన గాడ్సే లాగా అంబేద్కర్ ను నేను చంపేవాడిని అని మాట్లాడి ఫేస్ బుక్ , యూట్యూబ్ చానల్లో ప్రచారం చేసిన హమరాప్రసాద్‌ను దేశద్రోహిగా భావించి అతనిపై పీడీ యాక్టు పెట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మెట్టుహరి బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఉదయ్‌కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో జక్కులయాదగిరి, బందెల కిష్టయ్య, రేఖల ఇమ్మానియేల్, రేఖలరూపేష్, శీలం బక్కయ్య, రాజారావు, కుర్మిళ నరసయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
గురువారం 16 ఫిబ్రవరి 2023

ఆర్థిక అక్షరాస్యత వారం ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి

ఫైనాన్షియల్ లిటరసీ వీక్ (ఆర్థిక అక్షరాస్యత వారాన్ని)2023లో భాగంగా, ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం లీడ్ బ్యాంక్ బుధవారం ఉదయం 7 గంటలకు బ్యాంకర్లతో భువనగిరిలో 2కె వాకథాన్ నిర్వహించారు.వాకథాన్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ప్రారంభమై తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ముగిసింది.కార్యక్రమాన్ని ఎల్‌డీఎం శ్రీరామకృష్ణ, జిల్లా యువజన సంక్షేమఅధికారి ధనుంజయ్, బ్యాంకు సిబ్బంది జెండా ఊపి ప్రారంభించారు.ఫిబ్రవరి 13 నుండి 17 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని ఆర్‌బీఐ "మంచి ఆర్థిక ప్రవర్తన మీ రక్షకుడు' అనే థీమ్‌తో నిర్వహిస్తుంది.

రామకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని మాటూరు గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా దుర్గమ్మ ఆలయానికి బుధవారం కొల్లూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల సెంటర్ డైరెక్టర్ గంగరాజు రామకృష్ణ రూ.2,16,116 ఆర్థికసాయం అందించారు.గ్రామ సర్పంచ్ స్వప్న స్కైలాబ్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలసెంటర్ మాజీ చైర్మెన్ గాజుల దశరథ, నాయకులు స్వామి, శ్రీనివాస్, ఉప్పలయ్య, మల్లేష్, ఐలయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బిడ్డకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం శివలాల్‌తండా గ్రామానికి చెందిన కేతావత్ ఆర్యశ్రీనాయక్ జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు బుధవారం ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆర్యశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేసి శాలుశాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్రంలో గిరిజన బిడ్డలు చదువులోనూ ఉద్యోగ అవకాశాల్లోనూ రాణించాలని,భవిష్యత్‌లో కూడా గిరిజనబిడ్డలు పురోగతి సాధించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

మండలకేంద్రానికి చెందిన శివ మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీను సహకారంతో రూ.5 వేల ఆర్థికసాయాన్ని బుధవారం మృతుని కుటుంబానికి బీజేపీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, నాయకులు బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, మజ్జిగ నరేష్, బబ్బురి శివలింగం, రాగటి మచ్చగిరి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు గౌరవ వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

పశుమిత్రలకు గౌరవ వేతనం ఇవ్వాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గోడభాగ్య డిమాండ్ చేశారు.పశుమిత్రల కనీసవేతనం సాధన కోసం ఈనెల 22న జరిగే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు.బుధవారం మండలకేంద్రంలోని సీఐటీయూ ఆఫీసులో తుర్కపల్లి పశుమిత్రల సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న పేరుతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు చేస్తున్నా పారితోషికం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం పని చేయించుకుంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది పశుమిత్రలు 8 ఏండ్లుగా పని చేస్తున్నారని, వీరిలో మహిళలే అధికంగా ఉన్నారన్నారు.వీరికి ఐకేపీ సెంటర్ల ద్వారా శిక్షణ ఇచ్చి ప్రభుత్వం ఎలాంటి పారితోషికం ఇవ్వకుండా వీరిని నియమించి ఊరితో పాటు సబ్ సెంటర్లలో కూడా వెట్టి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం తుర్కపల్లి పశుమిత్రల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష కార్యదర్శులుగా కానుగంటి లలిత, గుగులోతు కావ్య, ఉపాధ్యక్షులుగా కొడాలి సుమలత, కోశాధికారిగా పిడుగు శ్రీలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య, మండల నాయకులు గుంటి మాధవి, కోట అనురాధ,పెండ్లి ఉమా, గుండెబోయిన లావణ్య,బర్మా మమత, కాసరబోయిన బాలలక్ష్మీ పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ నెల 18, 19వ తేదీలలో భువనగిరి మండలంలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు కోరారు.బుధవారం కార్యాలయ ఆవరణలో మండలంలో ఉన్న కారోబార్ల పంచాయతీ వర్కర్ సమావేశం పద్మారావు అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు.పర్మినెంట్ చేయాలని, కార్మికచట్టాలు అమలు చేయాలని,ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పాదయాత్రలో మండలంలోని కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాము, శ్రీను, మహేందర్, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ వారి జయంతి వేడుకలను దిగ్విజయంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.బుధవారం కాన్ఫరెన్స్ హాలులో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల నిర్వహణకు గాను సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బోధించిన ధర్మ బోధనలు, ఆశయాలు ప్రజలందరికీ తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదన్నారు.దానిలో భాగంగానే జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించి శాసన సభ్యులు చైర్మెన్లుగా నియోజకవర్గ స్థాయి కమిటీలను నియమించామన్నారు.భువనగిరి నియోజక వర్గానికి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి మాన్యానాయక్, ఆలేరు నియోజకవర్గానికి జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్ కన్వీనర్లుగా నియమించామన్నారు.ఇలాంటి వేడుకల ద్వారా సంత్ సేవాలాల్ బోధించిన ఆలోచనలు, ఆశయాలు, ప్రబోధాలు ప్రజలందరికీ తెలియాలన్నారు.అందుకోసం సేవాలాల్ కమిటీలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఇన్‌చార్జి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, భువనగిరి తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఋన్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మోతీలాల్ స్థపతి, అధికారులు పాల్గొన్నారు.

దేశంలోని పేదలకు మేలు చేయడం కోసమే బీఆర్ఎస్

నవతెలంగాణ-రామన్నపేట

దేశంలోని పేద ప్రజలందరికీ మేలు చేయడం కోసమే సీఎం కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా తీసుకొచ్చారని, దేశ ప్రజలంతా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండలంలోని ఉత్తటూరు గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, రూ.5 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసిన సీసీరోడ్డును ఆయన ప్రారంభించారు.ఇస్కిల్ల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న, జనంపల్లి గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం ధనం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా దేశమంతా సంక్షేమ పథకాలు అమల వ్వాలని దేశ ప్రజలు కోరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, వివిధ గ్రామాల సర్పంచులు కోళ్ల స్వామి, బందెల యాదయ్య, రేఖయాదయ్య ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, దోమల సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు అంతటి రమేష్, బండ దామోదర్‌రెడ్డి, బండ ఉపేందర్‌రెడ్డి, కన్నెబోయిన ఐలయ్య, బద్దుల రమేష్, పోతురాజు సాయి, బొక్క పురుషోత్తంరెడ్డి, నీల దయాకర్, నక్క యాదయ్య తదితరులున్నారు.

గుట్టను ఆదర్శ మున్సిపాలిటీగా చూపెట్టాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అవగాహన కార్యక్రమము

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ యాదాద్రి సాధ్యమవుతుందని యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఒక ఆదర్శ పట్టణంగా యాదగిరిగుట్టను చూపెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ లో ర్యాంకు సాధించేందుకు పట్టణంగా యాదాద్రి మార్చేందుకు బ్యాంక్ ఆఫ్ అమెరికా స్పాన్సర్‌షిప్‌తో నిర్వహిస్తున్న తడి, పొడి చెత్త అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీలో తడి,పొడి చెత్తను వేర్వేరుగా ఉంచాలన్నారు.చెత్తను వేరు చేయడం అందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, కమిషనర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి,మేనేజర్ నరేష్‌రెడ్డి, కౌన్సిలర్లు అరుణ రాజేష్,గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్,సీసా విజయలక్ష్మి కృష్ణ,మాలోత్ సరోజ,బబ్బూరి మౌనికశ్రీధర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన ఎంటయ్య, సయ్యద్ బాబా, గోర్లపద్మ, బ్యాంక్ ఆఫ్ అమెరికా నుండి రషీదాబేగం, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ నుండి భూషణం, మురళి, వసీం అన్నమయ్యతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అక్రమణలు, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని వినతి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ కొలుపుల కమలాకర్

నవతెలంగాణ-భువనగిరి

మున్సిపాలిటీపరిధిలోని స్థలాలను ఆక్రమణలు చేసి, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను కూల్చి వేయాలని, అనుమతి లేని లేఅవుట్లలో నిర్మాణాలను నిలిపివేయాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ కొలుపుల కమలాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎదురుగా శివచంద్ర గ్యాస్ ఆఫీస్ ఎదురుగా మున్సిపల్ అనుమతులు లేకుండా, ప్రక్కవారి భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలను కూల్చివేయాలన్నారు. తాతానగర్ చెరువు కింద అలుగు నాలా ప్రక్కన ఆక్రమణలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలుపుల నాగరాజు, బీసుకుంట్ల జహంగీర్, చింతకాయల ఉపేందర్, ఆకుల యాదగిరి పాల్గొన్నారు.

SUMMON NOTICE

BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA

FILE No. A.A/CF/No. 101 of 2022

BETWEEN:

M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years,R/o. Nalgonda Town and District. ....DISPUTANT

AND

1). Mohammed.Yousuf, S/o. Khaja, DOB: 09-06-1972,Occ:Senior Assistant (Emp. No:1940007),O/O:Primary Health Center, Peddavoora(Vi&Mndl),Nalgonda(Dist.). R/o. H.No: 5-10-65/1, Manyamchelka, Nalgonda(Town & Dist.).

2).Mohammad.Liyakhat Ali,S/o.Yakub Ali, DOB: 10-12-1972, OCC: Police Constable (Pc.No:2332), O/O: Traffic Police Station ,Nalgonda(Town& Dist.).R/o.H.No: Plot No:16, High Tech Colony,Miryalaguda Road,Nalgonda (Town & Dist.).

3).Mohammad.Farooq Hussain, S/o. Hussain, DOB: 07-07-1971, OCC: Senior Assistant, O/O: Primary Health Center,, Chivemula(Vi& Mndl),Suryapet (Dist.). R/o. H.No:5-7-2581,Raj Nagar,Prakasham Bazar, Nalgonda(Town& Dist.).

4).Padishala.Gopaiah, S/o. Mallaiah, DOB: 08-04-1970, OCC: Attender, O/O: Primary Health Center,Nuthankal (Vi& Mndl), Suryapet (Dist.). R/o. H.No: 4-203/18A, Tripuraram (Vi& Mndl), Nalgonda(Dist.).

....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVLY- 21 Ticket No. 10 which was sanctioned bearing prior sanction order No.289/2016 and date on 07-10-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is Rs. 47,257-00

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.27.02.2023. At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

**DEPUTY REGISTRAR OF CHITS/
ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.**

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో బీర్లఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

హాత్ సేహాత్ జోడో పాదయాత్రలో భాగంగా జనగాం జిల్లా దేవరుప్పలలో పాదయాత్ర చేపడుతున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గొల్ల కురుమలతో కలిసి గొంగడి వేసి సన్మానించారు.గొల్ల కురుమలందరితోపాటు ఆలేరు ప్రజలకు అండగా ఉండాలని రేవంత్‌రెడ్డిని కోరారు.దీంతోపాటు కొండపైకి ఆటోలకు అనుమతి ఇవ్వడం లేదని ఆటో డ్రైవర్లతో కలిసి రేవంత్‌రెడ్డికి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి కరణ్, కొమ్మగాని శంకర్‌గౌడ్, గుండు నర్సింహతో భారీసంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

గౌరవ మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కోదాడ

To,

ఆళ్ళ ఆంధ్ర గీర్వాణి, భర్త: మురళి, వృత్తి: ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, R/o.A/288,బాల భవన్ వెనుక, హిల్ కాలనీ, నాగార్జునసాగర్, అనుముల మండలం, నల్లగొండ జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మీపైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోదాడ కోర్టు నందు మీ నుండి బాకీ ధనం రూ.1,36,185/- రాబట్టుటకై నాగర్జునపు పాండు రంగాచారి తండ్రి: వెంకటప్పయ్య, R/o. కోదాడ టౌన్ మరియు మండలం, సూర్యాపేట జిల్లా గారు దావా నెం. OS.NO. 33/2022 వేసియున్నారు. మీకు కోర్టు నుండి పలుమార్లు సమన్లు వంపిననూ వాటిని తీసుకోనందున కోర్టు ఉత్తర్వుల మేరకు మీరు ది.28.02.2023 న ఉదయం 10.30 గం.లకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు ఉన్నచో తెలియజేయగలరు. లేని యెడల కోర్టు వారు తగు నిర్ణయం తీసుకొనగలరు.

ఇట్లు
వేజెళ్ళ రంగారావు
అడ్వకేట్, కోదాడ, సూర్యాపేట జిల్లా.
సెల్: 9848232172.

గౌరవ మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కోదాడ

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన అలసకాని రామ్ ప్రసాద్, తండ్రి: వీరయ్య, వయస్సు:55 సం॥లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: చిలుకూరు గ్రామం మరియు మండలం, సూర్యాపేట జిల్లా గారు, మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కోదాడ నందు తన భార్య అయిన అలసకాని లక్ష్మి ఇంటేస్టేట్‌గా ది. 04.08.2016 న మరణించినది. ఆమె పేర చిలుకూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.521/అ లో విస్తీర్ణం ఎ.03.00 గుం.ల వ్యవసాయ భూమి కలదు. దీనిపై వారసత్వపు హక్కులకై నా క్లయింట్ అయిన అలసకాని రామ్ ప్రసాద్ పైన తెలిపిన కోర్టు నందు డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ దావా నెం. OS.NO. 223/2022 వేసియున్నారు. దీనిపై ఎవరి కైనా అభ్యంతరములు ఉన్నచో ది.25.02.2023న ఉ.10.30 గం.లకు పై కోర్టులో స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేయగలరు. లేని యెడల కోర్టు వారు తగు నిర్ణయం తీసుకొనగలరు.

ఇట్లు
వేజెళ్ళ రంగారావు
అడ్వకేట్, కోదాడ, సూర్యాపేట జిల్లా.
సెల్: 9848232172.

గౌరవ మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కోదాడ

To,

తొగరు శ్రీనివాసరావు, తండ్రి: చంద్రయ్య, వృత్తి: ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ప్రస్తుత నివాసం: ఇంటి.నెం.109-6-2-3/1/1, భారత్ గ్యాస్ దగ్గర, జిమ్మగడ్డ, సూర్యాపేట టౌన్ మరియు జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మీ పైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోదాడ కోర్టు నందు మీ నుండి బాకీ ధనం రూ.1,16,655/- రాబట్టుటకై గుడిపూడి మల్లీశ్వరి, భర్త: వెంకన్న, R/o. నేలమర్రి గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా గారు దావా నెం. OS.NO. 151/2019 వేసియున్నారు. మీకు కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపిననూ వాటిని తీసుకోనందున కోర్టు ఉత్తర్వుల మేరకు మీరు ది.28.02.2023న ఉదయం 10.30 గం.లకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజే యగలరు. లేని యెడల కోర్టు వారు తగు నిర్ణయం తీసుకొనగలరు.

ఇట్లు
వేజెళ్ళ రంగారావు
అడ్వకేట్, కోదాడ, సూర్యాపేట జిల్లా.
సెల్: 9848232172.

విద్యార్థుల్లో భయాన్ని పారదోలేందుకు టాలెంట్ టెస్టులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ-రామన్నపేట

విద్యార్థులు మానసిక వత్తిడికి గురికాకుండా ఉండడానికి, వారిలో పరీక్షలు అనే భయాన్ని పారదోలడానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. పదవతరగతి విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు స్థానిక శ్రీహిందూ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 210 మంది విద్యార్థులు టాలెంట్ టెస్టు రాశారన్నారు. త్వరలో పదవతరగతి పరిక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలు రాయాలని, ఉన్న కొద్ది సమయంలో బాగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత, కక్కిరేణి సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, వేముల సైదులు, మండల నాయకులు కంబాలపల్లి సాయిచరణ్, పుట్టల ఉదయ్, పొట్లచెర్వు గాయత్రి, భరత్, గట్టు మల్లికార్జున్, ఏలూరి అశోక్, మండి మత్స్యగిరి, జంపాల ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

వరి పంట పొలాల పరిశీలన

ఆలేరురూరల్: ఆలేరు మండలం టంగుటూరు, శ్రీనివాసపురం గ్రామాలలో యాసంగి వరి పంట పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారి పద్మజ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంట నాటిన 15 నుండి 40 రోజుల దశలో పైర్లలో కార్బోఫ్యురల్ త్రీజీ 10 కిలోలు కాస్టఆఫ్ హైడ్రోక్లోరై ఫోర్‌జీ కిలోలు లేదా ఎకరానికి 25 కిలోల పొడి ఇసుకతో కలిపి పొలంలో చల్లాలి వరి పంట అంకురం ఏర్పడే దశ నుండి చిరు పొట్ట దశలో రెక్కల పురుగు గమనించినట్లయితే ఒక ఎకరానికి 60 మిల్లీలీటర్ క్లోరోన్ ట్రాలీలిప్‌లో లేదా 400 గ్రాముల హైడ్రోక్లోరైడ్ 100 మిల్లీలీటర్ టెట్రానీలి పిచికారీ చేయాలన్నారు.పంటకు అగ్గితెగులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు.ఇప్పటికి ముందుగా నాట్లేసిన పొలాల్లో ఈ సమస్యను గుర్తించాలన్నారు.పైరు వివిధ సమస్యలతో ఎదగడం లేదన్నారు.యూరియాను పైపాటుగా మోతాదుకు మించి వేసిన ప్రాంతాల్లో తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్ల నవ్య శోభన్‌బాబు,ఏఈఓ పవన్‌కళ్యాణ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గుట్టకు మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి రాక

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా నిర్మించనున్న 100 పడకల ఆస్పత్రి నిర్మాణపనుల శంకుస్థాపనకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు,విద్యుత్ శాఖ మంత్రిజగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్టు డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆసుపత్రి శంకుస్థాపన అనంతరం పట్టణంలో నిర్వహించే బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సమావేశంలో మంత్రులు పాల్గొంటారని వివరించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్‌గౌడ్,మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్,సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి,నాయకులు ముఖ్యర్ల సతీష్‌యాదవ్,శివరాత్రి నరేష్, బండి వాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షునిగా వసీమ్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఐఎన్‌టీయూసీ) అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఎమ్‌డి.వసీమ్‌ను నియమిస్తూ బుధవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యర్రగాని నాగన్నగౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచందర్ ఉత్తర్వు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వసీమ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఐఎన్‌టీయూసీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. అసంఘటిత రంగంలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన నాగన్నగౌడ్, రామచందర్, జీవన్‌రెడ్డి, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, చామకూర రాజయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాల దరఖాస్తు గడువును ఈనెల 22వ తారీకు వరకు పెంచుతున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 16వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-దేవరకొండ

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన చింత బావి సర్పంచ్ నోముల మల్లేష్‌కు తాటి కోల్ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర మహిళ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణగౌడ్ రూ. 50 వేలు అందజేశారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినందున, తోటి సర్పంచి ఆవేదన చూసి, పార్టీలకు అతీతంగా గ్రామానికి వెళ్లి మల్లేష్‌కు ఆర్థికసహాయం అందజేశారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఎలాంటి సంబంధం లేని విషయాలలో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌పై తాటి కోల్ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి చేసిన అసత్య ఆరోపణలు మానుకోవాలని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చాంబర్లో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మండలంలోని కొండ భీమనపల్లి సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు తాటికోలు వాగు నుంచి ఇసుకను తరలించేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని ఇసుకను తరలిస్తుందన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అనవసరంగా నియోజకవర్గ ఎమ్మెల్యే ఆయన అనుచరుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ దూషణలకు దిగడం ఎంతవరకు సమంజసం అన్నారు. తాటి కోల్ సర్పంచ్ స్థాయిని మరచి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను విమర్శించడం బాధాకరమన్నారు. నిజా, నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఆరోపణలను ఖండిస్తున్నామని, బేసరుతుగా ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాస్ కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, సర్పంచ్ల సంఘం మండల నాయకుడు శ్రీనునాయక్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు చోరీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద వరుస దొంగతనాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం రాత్రి రుద్రవరం యాదగిరి నేత, బెల్లం యాదగిరిల వ్యవసాయ బావుల వద్ద గుర్తు తెలియని దొంగలు విద్యుత్తు వైర్లను దొంగిలించారు. దొంగలను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అట్టడుగు వర్గాల పేదలకోసం పని చేసిన ధర్మభిక్షం

నవతెలంగాణ-ఆలేరురూరల్

అట్టడుగు వర్గాల మీద ప్రజల సమస్యల పరిష్కారం కోసం మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం పని చేశారని కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం వేణుకాంప్లెక్స్ ఆవరణలో బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు. నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులుగా కలుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. సంఘం నాయకులు పూజారి కుమారస్వామి మిట్ట శంకరయ్యలు మాట్లాడుతూ అత్యంత ప్రమాదం అని తెలిసిన తమ జీవనోపాధి కోసం తప్పని సరి పరిస్థితులలో కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. అట్టడుగు వర్గాల పేదల సమస్యలపై అవిశ్రాంతంగా ఉద్యమాలు చేసి, హక్కులు సాధించి పెట్టిన గొప్ప మహోన్నత వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నల్లమాస లక్ష్మీతులసయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, నమిలే రాజయ్య, జుకంటి అనిల్, బబ్బూరి రమేశ్, పల్లె సంతోష్, లగ్గాని మురళి, ముత్తయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

ఆత్మకూరుఎం : గీతకార్మికుల, అట్టడుగు వర్గాలపేదలసమస్యలపరిష్కారంకోసం తనజీవితాంతం పనిచేసిన మహోన్నత వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. తెలంగాణ సాయుధపోరాట యోధుడు, నల్లగొండమాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం101వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణకల్లుగీతకార్మిక సంఘం మండల కమిటీ, ఆత్మకూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ధర్మభిక్షం విగ్రహానికి పూలుమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథగౌడ్, మండల అధ్యక్షులు రంగా సత్యనారాయణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్యగౌడ్, ఆత్మకూర్ సొసైటీ అధ్యక్షులు పంజాల నర్సయ్యగౌడ్ ,ప్రధాన కార్యదర్శి నాతిరాజుగౌడ్, మాజీ అధ్యక్షులు పంజాల ఐలయ్యగౌడ్, లోడి రాములుగౌడ్, పొన్నగాని జహంగీర్‌గౌడ్, నాయకులు తండ శ్రీశైలం, రంగస్వామి, పరకాల నర్సయ్య, నారాయణ, కట్టెకోల హన్మంతు, గుండెగాని ఐలయ్య, చెరుకు విష్ణు, పోతగాని మల్లేశం, చెరుకు శ్రీను, చెరుకువిష్ణు, మాద సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో...

భువనగిరి : జిల్లాకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బొమ్మగాని ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణకార్యదర్శి రమేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువులఅభిలాష్, పట్టణ సహాయ కార్యదర్శి చింతలమల్లేశం, మారోజుసతీష్‌చారి, నాయకులు చింతల పెంటయ్య, బద్ధం వెంకట్‌రెడ్డి, సాయికుమార్, లక్ష్మణ్, రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో కేజీకేఎస్ మండలకమిటీ ఆధ్వర్యంలో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యగౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు పల్సం స్వామి గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు పబ్బతి మల్లేశంగౌడ్, మండల కమిటీ సభ్యులు బందారపు ధనుంజయ్య గౌడ్, మద్దెల మారయ్యగౌడ్, తొలుపునూరి శంకరయ్యగౌడ్, మారగోని సత్తయ్యగౌడ్, నేలపట్ల యాదయ్య, సుదగాని మత్స్యగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా ధర్మభిక్షంజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర రవీందర్‌గౌడ్, పులిభిక్షంగౌడ్, గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సంఘం మండల కోశాధికారి మునికుంట్ల లెనిన్, జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, పలుసం కనకయ్య, భావండ్లపల్లి సత్యం, ఎర్ర కాటమయ్య, గీత పనివారల సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బాలగోని మల్లయ్య, గీత పనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, సీపీఐసీనియర్ నాయకులు వీరమళ్ళ వెంకటయ్య, ఊట్కూరి భగవంత పాల్గొన్నారు.

రామన్నపేటలో..

చౌటుప్పల్: పట్టణకేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతిని కల్లుగీత కార్మికసంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, పంజాల నర్సయ్యగౌడ్, మారగోని అశోక్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, చింతకింది అంజయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, బొంగు జంగయ్య, ఉడుగు శ్రీనివాస్, ఎంఎస్.గౌడ్, లక్ష్మయ్య జంగయ్య నర్సింహ, నాగరాజు, మహేశ్, బాలరాజు, సతీశ్, బాలకృష్ణ, లింగస్వామి పాల్గొన్నారు.

మోత్కూర్: మోత్కూర్‌లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, ఎడ్ల సైదులు, ఇక్కిరి గిరి, బోడభాస్కర్, పక్కీర్, చిలుకమర్రి బాబుచారి, పోతరబోయిన పక్కీర్, అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మోత్కూర్‌లో...

మర్రిగూడ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజల మనిషి, అనునిత్యం పేద ప్రజల సమస్యలపై పోరాడిన వ్యక్తి, గీత కార్మికుల గొంతుకై నినదించిన కామ్రేడ్ బొమ్మగాని దర్మాబిక్షం 101వ జయంతి వేడుకలు బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గీత పని వారిలా సంఘం మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని జంగయ్యగౌడ్, మండల గౌరవ అధ్యక్షులు ఎరుకల యాదయ్య గౌడ్, సిపిఐ సీనియర్ ఆకుల రఘుమయ్య, బాణాల కృపాచారి సి. రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : గీతా పని వాళ్ళ సంఘం జాతీయ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మక్షం 101 వ జయంతి ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గీతా పని వారి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, పల్లేయాదయ్య మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి వెంకటేశం గీతా పనివాళ్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, గంటా నగేష్, బంగారుగడ్డ శాఖ కార్యదర్శి పల్లె నరసింహ, పల్లె రాజు, మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జీవితం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని లప్పానాయక్‌తండాలో బుధవారం శ్రీ శ్రీ సంతు సేవాలాల్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ బుజ్జి శంకర్‌నాయక్, ఉసర్పంచ్ మంక్యా, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు 284వ జయంతి వేడుకలను బుధవారం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ముడవత్ అశోక్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తండాపెద్దలు కేతావత్ జయరాంనాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్‌నాయక్, మాలోతు వినోద్‌నాయక్, సురేష్‌నాయక్, విజయ్ నాయక్, మోతిలాల్, దస్రా, ఆంజనేయులు పాల్గొన్నారు.

భువనగిరి : అడవి బిడ్డల సంస్కృతి సంప్రదాయాలను పకృతి ఆరాధనను ఆధ్యాత్మిక దృక్పథం జీవన విధానాన్ని కాపాడేందుకు సేవాలాల్ మహారాజ్ తన జీవితాంతం పోరాటం కొనసాగించారని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్ అన్నారు. సేవాలాల్ 284 జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గిరిజన ఆరాధ దైవమైన సేవాలాల్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహనీయుని జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. వారి ఆశయసాధనతో గిరిజన ప్రతిబిడ్డా సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్య ఉపాధి పారిశ్రామిక రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాజా హాజీముద్దీన్, సల్లావుద్దీన్ పాల్గొన్నారు.

ఆలేరులో...

భువనగిరిలో..

మున్సిపల్‌లో... భువనగిరి మున్సిపాలిటీలో గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ 284వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతలకిష్టయ్య, కమిషనర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా ఎస్బీఐ బ్యాంక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ఎస్బీఐ బ్యాంక్ ఆవరణ సరైన నిర్వాహణ బాధ్యత లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. బ్యాంక్ ఎదురుగా పార్క్ చుట్టూ ప్రహరీ గోడ ఉన్న ప్రధాన గేటు ద్వారా రాత్రుళ్లు మందుబాబులు లోపలికి చొరబడి మద్యం సేవిస్తున్నారు. మందుబాబులకు అడ్డాగా మారిపోయి బ్యాంక్ ఆవరణలో మందు సీసాలతో నిండిపోయింది. మందు ఎక్కువైన మందు బాబులు మద్యం సీసాలను పగుల గొట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు ఆవరణలో ఎక్కడ చూసినా ఖాళీ సీసాలను చూసి కూడా చూసీ చూడనట్టు సంబంధిత అధికారులు వ్యవరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి బ్యాంక్ ఆవరణలో సరైన నిర్వాహణ బాధ్యత చేపట్టి మందు బాబులను లోపలికి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం వాసి మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ద్విచక్ర వాహనంపై వెళ్తూ కంటైనర్ లారీ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళంకు చెందిన యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం నార్కట్‌పల్లి పట్టణ శివారులో గల నల్లగొండ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జరిగింది. స్థానిక ఎస్సై బోడిగే రామకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన దోన్న అశోక్ కుమార్(28) నల్లగొండ పట్టణంలోని కేఎఫ్‌సీ బ్రాంచ్ మేనేజర్‌గా గత కొంతకాలంగా పనిచేస్తున్నారు. సొంత పని నిమిత్తం హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనం టీవీఎస్ స్కూటీ టీఎస్ 079 ఎఫ్ వై 7441 పై వెళ్లి నల్లగొండకు తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి పట్టణ శివారులో నీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి నల్లగొండ పట్టణం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో నార్కట్‌పల్లి నుంచి అద్దంకి వైపు వెళ్తున్న హర్యానా కంటైనర్ హెచ్ ఆర్ 56 బి 2635 అతివేగంగా అజాగ్రత్తగా నడిపిస్తూ వచ్చి అశోక్ కుమార్‌ను ఢీకొట్టడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందారు. లారీ కంటైనర్ ఆపకుండా వెళ్లిపోవడంతో స్థానిక పోలీసులు ప్రమాదం అనంతరం సీసీ పుటేజ్ ఆధారంగా వాడపల్లి పీఎస్ లిమిట్స్‌లో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేఎఫ్‌సీ మేనేజర్ కోట్ల మహేష్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ధర్మ బిక్షం ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-దేవరకొండ

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ ధర్మ బిక్షం ఆశయ సాధన కోసం నేటి తరం యువత కృషి చేయాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ధర్మ బిక్షం 101 వ జయంతి సందర్భంగా స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవనంలో వారి చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. యువత ధర్మభిక్షని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,బొట్టుపల్లి వెంకటరమణ ,తూము బుచ్చిరెడ్డి ,కేశవరెడ్డి, కనకాచారి ,వెంకటయ్య, పాండురంగారెడ్డి, వెంకటయ్య ,అచ్చయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎండి మైనుద్దీన్, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు కుంభం జయరాములు, జూలూరు వెంకట్రాముడు, నూనె వెంకటేశ్వర్లు నవీను, వాహబ్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : బొమ్మగాని ధర్మ బిక్షం 101వ శత జయంతి ఉత్సవాలను బుధవారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో గీత పనివార్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, గీత పనివార్ల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు రాయికింది సైదులు ధర్మ బిక్షం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు గువ్వల అంజయ్య, ఆకిటి రామస్వామి, ఉపాధ్యక్షులు మల్లెబోయిన మట్టయ్య, దుండిగాల చిన్నవెంకటయ్య, నక్క ఆశాలు, బంటు సైదులు, మల్లెబోయిన సైదులు, నక్క రాములు, గువ్వల సైదులు, బంటు నరసయ్య, గువ్వల రాములు, నక్క వెంకన్న, మచ్చ వెంకటయ్య, నక్క జానయ్య, నక్క సైదులు, ఆముదారపు నాగేందర్, గువ్వల మట్టయ్య, గువ్వల గురుస్వామి, గ్రామ గీత కార్మికులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కిష్టాపురం గ్రామంలో నెలకొల్పుతున్న ఫార్మా కంపెనీ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని గురువారం మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించే మహాధర్నను జయప్రదం చేయాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఫార్మా కంపెనీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జీపు జాతను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాలు వ్యవసాయ పంటలు పూర్తిగా నష్టం కలిగించే ప్రమాదం ఉన్న ఫార్మా కంపెనీల అనుమతులు రద్దు చేసే వరకు కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం, తిరుపారీ వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్, కిష్టాపురం సర్పంచ్ భీమనపల్లి సైదులు, సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు అంజయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పోలగోని సైదులుగౌడ్, ఈద శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మార్గం స్ఫూర్తిదాయకం

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సంత్ సేవాలాల్ మార్గం స్ఫూర్తిదాయకం, అనుసరణీయమని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథిలుగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్ హాజరై సాంప్రదాయక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంత్ సేవాలాల్ సాత్వికమైన జీవనంతో ఆదర్శప్రాయంగా సాగిన వారి జీవన ప్రయాణం యావత్ మానవాళికి ఉపయుక్తమైన జీవన సూత్రాలని కీర్తించారు. సంతు సేవాలాల్ సూత్రాలైన సత్యం, అహింస, ప్రేమ దయా, క్షమ, గుణాలు కలిగి దుర్వసనాలకు దూరంగా ఉంటూ జీవితాలను మలుచుకోవాలని సూచించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ సాంప్రదాయక దుస్తులలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య అల్వాల రవి, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ మాధురి, డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ శ్రీదేవి, ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ రమావత్ మురళి, విద్యార్థులు ఆధ్యాపకులు పాల్గొన్నారు.

త్రిపురారం : సమస్త బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న నాయక్ అన్నారు. బుధవారం త్రిపురారం మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో సంత్ సేవాలాల్ 284 వ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్, శంకర్‌నాయక్, సుజాత, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అంజమ్మ, సైదులు, శ్రీదేవి, జ్యోతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : ప్రకృతి జీవన విధానం, పశుసంపదను మిగతం చేసిన పవిత్రమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని అవంతీపురం తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 284 జయంతి, భోగ్ బండార్ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోగ్ బండార్ నిర్వహించి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ముజుబుద్దిన్, రాజారత్నం, సక్రునాయక్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్‌నాయక్, బాలునాయక్, సేవాలాల్ జయంతి కన్వీనర్ మూడ్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : గిరిజనుల ఆరాధ్యుడు శ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి వేడుకలు మండలంలోని మెగ్యతండా గ్రామంలో బుధవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కెతావత్ బిక్షానాయక్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారో వెలిగించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగిరిజనుల ఉద్ధరణ కోసం సేవాలాల్ చేసిన కృషి మరువలేనిదనిఅన్నారు. ఆయన జీవితం గురించి పాఠ్యాంశాలలో చేర్చి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాజీ, బాలు, కిరణ్, సరిరామ్, లోక్య, పత్య , భిక్ష, లాలు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కొత్త పార్టీ ఏర్పాటు

- మాజీ ఎమ్మెల్యే రేపాల

నవతెలంగాణ-మిర్యాలగూడ

మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సకల జనుల రాజ్యాధికార చైతన్య మిత్ర పేరుతో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలు రైతు సమస్యలు విస్మరించి రాజకీయ పార్టీగా మారిందన్నారు. పొట్ట దశలో ఉన్న పొలాలు దెబ్బతింటున్న, విద్యుత్ కోతలతో పాటు వారబంది విధానం అమలు చేస్తుందని దీంతో రైతులు ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు. రుణమాఫీ, దళిత బంధు, స్కాలర్ షిప్, ఫీజురీఎంబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పై సకల జనులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలను వమ్ము చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తీరే వరకు చొక్కా దరించనని ప్రకటించారు. రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజలే పరిపాలకులు కావాలన్న కాంక్షతో ముందుకు సాగుతాం అన్నారు. పన్నుభారంతో పేదలు పేదరికంలో మగ్గుతున్నారని పేర్కొన్నారు. సకల జనులు రాజ్యాధికారం చేపట్టే విదంగా పనితీరు ఉంటుందని ఆగస్టు 15న పూర్తి రాజకీయ పార్టీగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి భాగస్వామ్యం కోసం 119 అసెంబ్లీ 17 లోకసభ స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు వెంకటేష్‌గౌడ్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-చండూర్

చండూరు పీహెచ్‌సీలో ఎన్‌సీడీ కిట్లను ఎంపీపీ పల్లె కల్యాణి రవికుమార్ బుధవారం రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4400 వందల కిట్‌ల వచ్చినందున బిపి షుగర్ కిట్‌లను అందరూ వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రతిష్టాత్మకమైనది

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్రంలో కంటి వెలుగు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పులిచర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి సైదమ్మతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవసాని లక్ష్మి, ఉప సర్పంచ్ చిరంజీవి, కార్యదర్శి కుంతిగోర్ల నాగరాజ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రవినాయక్, ఏఎన్ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ

మహిళలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 33 మందికి రూ. 33 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను, లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, తహసీల్దార్ రాజు, రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, శ్రీను నాయక్, ఇద్దయ్య, మహమ్మద్ రైస్, జయప్రకాష్ నారాయణ, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ భవనానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని పెండింగ్‌లో ఉన్న గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం మంజూరైన లెటర్‌ను గౌడ సంక్షేమ సంఘం సభ్యులకు మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం సభ్యులు కమ్యూనిటీ హల్‌కి సహకరించిన నకిరికల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, పొన్నం లక్ష్మయ్యగౌడ్, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, గౌడ సంఘం సభ్యులు రేగులగడ్డ నరసింహగౌడ్, పంతంగి కరుణాకర్‌గౌడ్, పల్లె శ్రీధర్‌గౌడ్, పబ్బతి సత్యనారాయణగౌడ్, మారగొని రమేష్ గౌడ్, దంతూరి సైదులుగౌడ్, కాసుల సత్యనారాయణగౌడ్, పంతంగి వెంకన్నగౌడ్, బొడ్డు లింగయ్యగౌడ్, కూనూరు అంజన్ కుమార్‌గౌడ్, నేలపట్ల సంతోష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి పారువేట కార్యక్రమం

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించాలని చివరి రోజున స్వామి వారి పారువేట కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వారు వేట కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారిని వీధుల వెంట మహిళలహారతులతో తమ మొక్కులను తీర్చుకున్నారు.మరోవైపు చివరి రోజు కావడంతో స్వామివారిని అత్యంత వైభవం అలంకరించి ఆలయ నుండి పారివేటకు ప్రారంభించారు.ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గుసాడి కళాకారుల కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కళాకారులను సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, సర్పంచ్ సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్,ఆలయ కమిటీ సభ్యులుచ గ్రామస్తులు, ఆలయ అర్చకులు ఆనంద్‌శర్మ, పవనాచార్యులు, అర్వపల్లి రాంబాబుచారి, మాధవశర్మ, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

నవతెలంగాణ-అర్వపల్లి

వేసవి తాపం సమీపిస్తున్న దృశ్యం మండలంలోని ఏ ఒక్క గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు.మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సమస్యలు,ప్రత్యేక వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఈ, ఎంపీడీఓ ఉమేష్, ఎంపీఓ సందీప్, ఏఈలు మహేష్, అశోక్, అన్ని గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు,మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు అంబోజు అనిల్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 14 నుండి 18 వరకు కలకత్తాలో జరుగనున్న 43 వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చాంపియన్‌షిఫ్- 2023కు భువనగిరి పట్టణానికి చెందిన ఆంబోజు అనిల్‌కుమార్ హెడ్‌కానిస్టేబుల్ ఈ పోటీలలో పాల్గొనున్నారు.ఈ సందర్భంగా శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలకృష్ణయ్య, ఉపాధ్యక్షులు కొలుపుల అమరేందర్, వైఎల్ఎన్ఎస్ బ్యాంకు వైస్‌చైర్మెన్ కొలుపుల వివేకానంద అభినందించారు.జాతీయస్థాయిలో విజేతగా నిలవాలని ఆకాంక్షిచారు.

గ్రామపంచాయతీ స్థలదాతలకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండరూరల్

అక్కంపల్లి గ్రామపంచాయతీ నూతన భవనానికి స్థలం ఇచ్చిన భూదాతలు మందడి ఎల్లారెడ్డి, మందడి శేఖర్‌రెడ్డికి గ్రామ సర్పంచ్ గుడిసె రాజేశ్వరినర్సింహ చేతుల మీదుగా బుధవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్‌సభ్యులు దేశిరెడ్డి వీరారెడ్డి, కనకబోయిననర్సింహ, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు కేశబోయిన శంకరయ్య, దేశిరెడ్డి రవీందర్‌రెడ్డి,కేశబోయిన వెంకటయ్య, నిమ్మలనర్సింహ, కారోబార్ శ్రీనివాస్, నకిరేకంటి యాదయ్య, పాల్గొన్నారు.

ఆలస్యమైన మాట వాస్తవమే

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి జనంపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంలో ధర్మారెడ్డి పల్లి కాలువ సంగతి ఏంటని, దాని గురించి మాట్లాడాలని కొందరు రైతులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కోరగా వెంటనే ఆయన స్పందించి ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులలో ఆలస్యమైన మాట వాస్తవమేనని అన్నారు.కాల్వ పూర్తి కోసం వెంటపడుతూనే ఉన్నానని తెలిపారు.కాలువ కాంట్రాక్టర్ ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి అని, ఆయన మరో ఇద్దరికి సబ్ కాంట్రాక్టు ఇచ్చారని తెలిపారు. వీలైతే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి వారి లైసెన్సును రద్దు చేసి, ఈ పనులను పూర్తి చేయించడానికి కృషి చేస్తానన్నారు.కాలువ పైనున్న కొంతమంది రైతులు సహకరించడం లేదని తెలిపారు.ఏది ఏమైనప్పటికీ కాల్వ పూర్తి చేయడానికి నిరంతరం వెంటపడుతూనే ఉన్నానని తెలిపారు.

ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కలెక్టర్‌గా మోనా,ఎంపీడీఓగా మనోజ్, ఎంఈఓగా రియాజ్, హెచ్‌ఎంగా షహజాద్, విద్యా కమిటీ చైర్మెన్‌గా నవీల అభిలాష్ తదితరులు వారి వారి పాత్రలు పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాఫర్‌షాఅలీ, ఉపాధ్యాయులు రేణుక,పద్మ, వెంకటరెడ్డి,సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని మం ప ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యాశాఖా మంత్రిగా శిగ ఉమామహేష్, జెడ్పీ చైర్మెన్‌గా షేక్ నాజియాతబస్సుమ్, కలెక్టర్‌గా ఆకారపు దీక్షిత, డీఈఓగా శిగ హేమంత్,ఎంపీడీఓగా ఇరుగు సిద్దు, యం ఈఓగా శిగ నబిష్, ప్రధానోపాధ్యాయులుగా రింగు రిషిమాదవ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సాటిక సుధాకర్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.తబితా, ఉపాధ్యాయులు పగిళ్లసైదులు, రత్నావత్ సుగుణ, జి.ఇందిర, సీహెచ్.వెంకటేశ్వర్లు, వై.మధు సూదన్‌రావు, జి.మంజుల పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దిరాల

మండలకేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ క్యాలెండర్‌ను డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీసీ సభ్యులు రణం చంద్రశేఖర్, ఆర్‌సీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్‌సీ హనుమంతరావు, క్లబ్ ప్రెసిడెంట్ రమేశ్, ఆర్‌సీసభ్యులు నూకల వెంకటరెడ్డి,ఫాస్ట్ అధ్యక్షులు నెల్లుట్లరమేశ్, మద్దిరాల లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కారంపూడి సతీష్,ట్రెజరర్ ముత్తినేనిరమేశ్, సెక్రెటరీ జంబారపుఅశోక్,ప్రోగ్రాం చైర్మెన్ పెద్దూరి తులసీదాస్, చైర్‌పర్సన్ దండ శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శప్రాయుడు బొమ్మగాని ధర్మభిక్షం

నవతెలంగాణ-చిలుకూరు

అందరికీ ఆదర్శప్రాయుడు ధర్మ బిక్షం అని సీపీఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో బొమ్మగాని ధర్మభిక్షం 101 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహనీయుడు ప్రజల మనిషి స్వాతంత్ర సమరయోధుడు ఆయన అడుగుజాడల్లో నేటి యువత ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలోని ఆచర్లగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురగాని లింగయ్య ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మాభిక్షం ఆశయాలను ఆయన చేసిన త్యాగాలను వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే. సాహెబ్, బలి కట్టే కోల నాగయ్య, సుల్తాన్, వెంకటేశ్వర్లు, కందుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూనియన్లకు అతీతంగా పాల్గొనాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పంచాయతీ సిబ్బంది పాదయాత్రకు మద్దతుగా ఈ నెల 20వ తేదీన సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు పంచాయతీ కార్మికులు యూనియన్లకు అతీతంగా సిబ్బంది అందరు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగి కృష్ణ, సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జీవో నెంబర్ 60ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, 51 జీవో రద్దుచేయాలనీ, కారోబార్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రీషియన్, అటెండర్, వాచ్‌మెన్ పోస్టులు ఇవ్వాలన్నారు. కార్మికుల ఆత్మగౌరవం కోసం జరిగే యాత్రలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షులు రణపంగి వెంకటయ్య, కార్యదర్శి నకిరేకంటి, సభ్యులు నర్సయ్య, విగ్నేష్, నాగరాజు, లచ్చయ్య, గోపయ్య, సైదులు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో ప్రభుత్వవిఫ్ ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని మాటూరు గ్రామంలో దుర్గమ్మ పండుగకు బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆమె వైస్‌ఎంపీపీ, సర్పంచ్ స్వాగతం పలికారు.

ప్రారంభమైన దేహదారుఢ్య పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి డాక్టర్ పీ.శబరీష్ పర్యవేక్షించారు. మొత్తం 600 మంది అభ్యర్థులకుగాను, 468 అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 106 మంది అభ్యర్థులు (ఫిజికల్ టెస్టు) దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారు. 132 మంది అభ్యర్థులు గైరాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేహదారుఢ్య పరీక్షలు సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించామన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-కేతపల్లి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన 65 నెంబర్ జాతీయ రహదారిపై కొర్లపాడు టూర్ ప్లాజా వద్ద మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన భయ ప్రేమ్‌కుమార్(25) మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై నకరికల్లు వెళుతుండగా టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి వేగంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో ప్రేమ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. టోల్ ప్లాజా సిబ్బంది గుర్తించి కేతేపల్లి పోలీసులకు తెలుపగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకరికల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎం. అనిల్ రెడ్డి చెప్పారు.

టోల్ ప్లాజా వద్ద బాధితుల ధర్నా

రోడ్డు ప్రమాదంలో మరణించిన బయ్య ప్రేమ్‌కుమార్‌కు జీఎంఆర్ సంస్థ న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించారు. స్థానిక ఎస్సై అనిల్ రెడ్డి వారికి నచ్చజెప్పి విరమించారు.

సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన

నవతెలంగాణ-మునుగోడు

పంట సాగుకు సేంద్రియ ఎరువులను తయారు చేసుకునేందుకు మండలంలోని కొరటికల్ గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అడిషనల్ పీడీ శైలజ ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఏపీడి ఉపేందర్‌రెడ్డి ఎరువుల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, కిరణ్, నరసింహారావు, ఏపీవో శ్రీనయ్య, గ్రామ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మణాచారి, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలం కొర్లపాడు గ్రామం యూత్ కాంగ్రెస్ నాయకుడు బయ్య ప్రేమ్‌కుమార్‌యాదవ్ (25) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతదేహంపై టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య , కేతేపల్లి మాజీ జడ్పిటిసి సభ్యులు జట్టంగి లక్ష్మమ్మ - వెంకటనర్సు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవోలు ఉపేందర్ రెడ్డి , బయ్య ముత్తయ్య యాదవ్ , ఎన్ ఎస్ యు ఐ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ అల్లి అంజన్ కుమార్ యాదవ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , పందిరి సతీష్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల వసూలుకు సహకరించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యుత్ బకాయిలు వసూలుకువినియోగదారులు సహకరించాలని, ట్రాన్స్కో ఏఈ కే చంద్రశేఖర్ రావు కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది రైతులకు శ్రేయోభిలాషులని రైతులు విద్యుత్ అధికారులకు సహకరించి సేవలు పొందాలని కోరారు. ఇటీవల మండల పరిధిలోని ఎనుగుల దోరి గ్రామంలోవిద్యుత్ సిబ్బంది పై దాడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆదిరాల రాము పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో విజయలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు హాజరై చిన్నారులపై అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్.జగన్‌నాయక్, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లకు సంబంధించిన 160 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ జువాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు శాగం అంజిరెడ్డి, శాగం కోటిరెడ్డి, దేవస్థాన చైర్మన్ నాగెండ్ల వెంకటరెడ్డి, సర్పంచులు భిక్షా నాయక్, పాపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంసింగ్, ఎంపీటీసీ లు కాశయ్య, రామ నర్సమ్మ, భార్గవి శ్రీనివాస్ రెడ్డి, బూడిద హరికృష్ణ, పగడాల పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలు

నవతెలంగాణ-కట్టంగూర్

కార్పొరేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కష్ణారెడ్డి అన్నారు. మన ఊరు మన బడి, మన బస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామచంద్రాపురం, గార్లబాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన మౌలిక వసతులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యాభివద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఆయా పాఠశాలల్లో బెంచీలు పూర్తి స్థాయిలో రాలేదని వెంటనే సమకూర్చుకోవాలని ఆదేశించారు. రామచంద్రాపురం పాఠశాలలో వంటగదినే అంగన్వాడీ కేంద్రంగా నిర్వహించటాన్ని కలెక్టర్ గమనించి ప్రత్యేక వంట గదికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మన ఊరు మన బడి పథకంలో ఎంపికైన పాఠశాల్లో జరుగుతున్న పనుల వివరాలను ఎంఈఓ మేక నాగయ్యను అడిగి తెలుసుకున్నారు. ఎంపికైన పాఠశాలల్లో పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో సునిత, ఏఈ వెంకటనర్సయ్య, ఆయా గ్రామ సర్పంచ్లు బోడ సరితయాదగిరి, సూరారపు ప్రియాంకగణేష్, హెచ్‌ఎంలు కొండ శంకర్, నారాయణ, ఎస్‌ఎంసి ఛైర్మన్ నీలం సాయిలు, పంచాయితీ కార్యదర్శులు సంధ్య, సురేష్ ఉన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 440 మంది గైర్హాజర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 106 కేంద్రాలలో నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు 22405 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 21965 మంది హాజరై 440 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలో జనరల్ విద్యార్థులు 73, ఒకేషనల్ విద్యార్థులు 198, మొత్తం 271 మంది విద్యార్థులు గైరు హజరవ్వగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ 64 మంది విద్యార్థులు ఒకేషనల్ 105 మంది విద్యార్థులు మొత్తం 169 మంది విద్యార్థులు గైరుహాజరయ్యారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకొవాలని అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ ఎస్ కె అబ్బాస్ అన్నారు. బుధవారం మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దాదాసు ఆరాదనోత్సవాల సందర్భంగా న్యూకిడ్స్‌ఉన్నత పాఠశాల అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ ఎస్ కె అబ్బాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి మహిళ కబడ్డీ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. ఈ పోటీలకు జాతీయ స్థాయిలో 18 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొనెలా చేయడం అబ్బాస్ ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య, గౌరవ అధ్యక్షులు గార్లపాటి శేఖర్,సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి,ఎంపీటీసీ జ్యోతిక్రిష్ణ, ఉప సర్పంచ్ భారతి కొండలు, సీనియర్ క్రీడాకారులు పల్లెబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలలో పోషణ స్థాయి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

అదరపు కలెక్టర్ ఖుష్బు గుప్త

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పిల్లలలో పోషణ స్థాయి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. పిల్లల బరువు, పోషణ స్థాయి మొదలైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సుభద్ర, జిల్లాలోని తొమ్మిది ప్రాజెక్టులకు సంబంధించిన సిడిపివోలు, ఏసీడీపీవోలు తదితరులుపాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని పానగల్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.డీఈవోగా రీనా, డిప్యూటీ డి ఈ ఓ గా అనీష్ తేజ, ఎంఈఓ గా శ్రావణి, హెచ్‌ఎం గా శ్రీ వర్ష లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోల వెంకటయ్య, ఉపాధ్యాయులు ఎర్ర చంద్రకళ, గార్లపాటి సైదిరెడ్డి, గట్టు రమాదేవి, భీమిడి అనిత, షాహిన్ సుల్తానా, పొట్ట మత్తు శ్రీదేవి, చెరుపల్లి శ్రీనివాస్, షాజియా తబస్సు తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పురుగుల మందు తాగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో జరిగింది. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం చింతకుంట్ల గ్రామానికి చెందిన దాసరి కొండల్, మంగమ్మల కుమారుడు సాయి (21) గత మూడు రోజుల క్రిందట తల్లిదండ్రులు ఇద్దరు గొడవ పడుతుండగా గొడవలు వద్దని ఆపాడు అనంతరం సాయి మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే సాయిని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లి చికిత్స నిర్వహిస్తుండగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున సాయి మృతి చెందాడు. తండ్రి కొండల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.